ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -247 పేజీలు - 08 వెల - 04/- గురువారం 10 జులై 2025



## మంత్రుల తీరుపై సిఎం అసహనం..!

**బాగా పనిచేయకుంటే మాజీల జాబితాలో చేరుతారు**
**కేబినేట్ భేటీలో ఘాటుగానే హెచ్చరికలు**

**అమరావతి,జులై 9ఆంధ్ర ప్రగతి**: మరోమారు మంత్రులకు సిఎం చంద్రబాబు ఘాటుహెచ్చరికలు చేశారు. ప్రజల్లోకి వెళ్లాలని, ప్రభుత్వ కార్యక్రమాల అమలను పరిశీలించాలన్నారు. లేకుంటే మాజీలు కాక తప్పదన్నరు. ఈ మేరకు కేబినెట్ భేటీలో సీఎం చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. కేబినెట్ మంత్రులు.. ఇక రోజులు లెక్కపెట్టుకోండి అని హెచ్చరించారు. ప్రజా సమస్యలపై సరిగ్గా స్పందించ కున్నా.. కార్యకర్త, నాయకులకు గౌరవం ఇవ్వకున్నా.. మీ ప్లేస్‌లో కొత్తవారు వస్తారని మంత్రులకు స్పష్టం చేశారు. ఇక నుంచి మీరు 1995 సీఎంను చూస్తారని సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. మంత్రివర్గ సమావేశంలో 12 అంశాలపై చర్చించారు. మంత్రులు ఎవరూ సంతృప్తికరంగా పనిచేయడం లేదని కేబినెట్ భేటీ-లో సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మహిళా ఎమ్మెల్యేను వైసీపీ నేతలు కించపరిస్తే.. వెంటెనే ఎందుకు స్పందించలేదని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. మిగతా 2లో...





## భారత్ బంద్ ప్రశాంతం

- 10ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యలో ఆందోళనలు
- బెంగాల్, కేరళ, ఒడిశా రాష్ట్రాల్లో ఎఫెక్ట్
- మూతపడిన పలు పరిశ్రమలు
- ప్రధాన రంగాలన్నీ ప్రభావితం
- కేంద్ర ప్రభుత్వం తీరుపై పెద్ద ఎత్తున నినాదాలు

**న్యూఢిల్లీ, జులై 9ఆంధ్ర ప్రగతి:** కొత్త కార్మిక చట్టాలు, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 10 ట్రేడ్ యూనియన్లు బుధవారం దేశవ్యాప్తంగా భారత్ బంద్కు పిలుపునిచ్చాయి. కార్మిక సంఘాల పిలుపు మేరకు ఉద్యోగులు, కార్మికులు నిరసనకు దిగారు. మిగతాది 2లో...

## రాజధాని నిర్మాణ వేగమే లక్ష్యం



**అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం**
**నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్కుకోసం 790 ఎకరాలసేకరణ**
**హడ్కో నుంచి తీసుకున్న రుణాలకు గ్యారంటీ**
**మంచినీటి సరఫరాకు రూ.10వేల కోట్ల రుణాల**
**ధాన్యం పాత బకాయిల చెల్లింపులకు రూ. 672 కోట్లు విడుదల**
**ఎపి కబినేటీ నిర్ణయాలు మీడియాకు వెల్లడించిన మంత్రి పార్థసారథి**

**అమరావతిజులై 9ఆంధ్ర ప్రగతి:**
ఏపీ మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం ఏర్పాటు-, నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కు, సరిహద్దుల విస్తరణ తదితర నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. బుధవారం రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. హడ్కో నుంచి తీసుకున్న రుణాలకు గ్యారంటీ ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందిమిగతాది 2లో...

## మామడి రైతులను పట్టించుకోని ప్రభుత్వం

- కనీస ధరలు చెల్లించకుండా మోసం
- ఏ పంటకూ గిట్టుబాటు ధరలు రావా
- రైతులు రాకుండా ఆంక్షలు విధించడమేంటి
- బంగారుపాళ్యం పర్యటనలో మండిపడ్డ జగన్





**చిత్తూరు,జులై 9ఆంధ్ర ప్రగతి:**
మామిడి రైతులను నిరంకుశంగా నియంత్రించారని.. మామిడి రైతులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ సీఎం జగన్ అన్నారు. చిత్తూరు పర్యటనలో భాగంగా బంగారపాళ్యంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాన్ని నిద్ర లేపేందుకు ఇక్కడికి వచ్చానని తెలిపారు. జగన్ వస్తున్నాడని తెలిసి, ఇక్కడ 2 వేల మంది పోలీసులను మొహరించి, రైతులను రానివ్వకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. మిగతాది 2లో...

## డిప్యూటి సిఎంతో మాధవ్ భేటీ

మర్యాదపూర్వకంగా కలుసుకున్న బిజెపి అధ్యక్షుడు





మిగతా 2లో

## నీటి వాటాలపై మీరేం చేశారో..తేలుద్దాం

నమ్మి ఓట్లేస్తే సీమకు నీళ్ల తరలిస్తారా

**అసెంబ్లీ కాదంటే..మీ ఫామ్ మౌజ్‌లో చర్చకు మేం రెడీ**
**నిపుణులను కూడా పిలుద్దాం..వారి సమక్షంలో చర్చిద్దాం**
**మాజీ సిఎం కెసిఆర్‌కు సిఎం రేవంత్ సవాల్**

**హైదరాబాద్,జులై 9ఆంధ్ర ప్రగతి:** : తెలంగాణ ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే ..వారిని వంచించేలా కేసీఆర్ నీళ్ళు రాయలసీమకు ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ జాతిపిత అని చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు

## 26/11 ముంబై దాడుల కేసు.. తహవర్ రాణాకు కస్టడీ పొడిగింపు

- 26/11 ముంబై ఉగ్రదాడి కేసులో నిందితుడు తహవర్ రాణా
- ఆగస్టు 13 వరకు జ్యుడీషియల్ కస్టడీ పొడిగించిన ఢిల్లీ కోర్టు
- రాణాపై అనుబంధ ఛార్జిషీట్ దాఖలు చేసిన జాతీయ దర్యాప్తు సంస్థ
- దాడితో తనకు ఎలాంటి సంబంధం లేదని విచారణలో వెల్లడి




2లో

## ఢిల్లీకి చేరిన కుర్చీ పంచాయతీ..

- సీఎం సిద్ధూ, డిప్యూటీ సీఎం డీకే హస్తిన పర్యటన
- బెంగళూరులో ఎమ్మెల్యేలతో చర్చిస్తున్న పార్టీ ఇన్‌చార్జ్ సుర్జేవాలా
- నాయకత్వ మార్పుపై పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ
- కర్ణాటక సీఎం మార్పుపై మరోసారి ఊహాగానాలు



# భారత్ బంద్ ప్రశాంతం



**న్యూఢిల్లీ, జులై 9ఆంధ్ర ప్రగతి:** : ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, ఎన్ఎండీసీ లిమిటెడ్, ఖనిజ, ఉక్కు కంపెనీల ఉద్యోగి సంఘాలు, బ్యాంకులు, బీమా కంపెనీలతో సంబంధం ఉన్న సంఘాలు, రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగ సంఘాలు సమ్మెలో పాల్గొన్నాయి. యునైటెడ్ కిసాన్ మోర్చా, వ్యవసాయ కార్మిక సంస్థలు కూడా సమ్మెకు మద్దతు ఇచ్చాయి.

ఈ బంద్ లో దాదాపు 25 కోట్ల మంది సంఘటిత, అసంఘ టిత రంగ కార్మికులు పాల్గొన్నట్టు అంచనా ఉంది. బంద్ కారణంగా బ్యాంకులు, పోస్ట్, బీమా, రవాణా, పరిశ్రమ, బొగ్గు తవ్వకం నుంచి నిర్మాణం వంటి ప్రధాన రంగాలు ప్రభావితం అయ్యాయి. కార్మిక సంఘాల పిలుపు మేరకు శ్రేణులు రోడ్లపైకి వచ్చారు. భారత్ బంద్ ప్రభావం ఎక్కువగా పశ్చిమబెంగాల్, కేరళ, ఒడిశాలో ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. కేరళలోని కొట్టాయంలో వ్యాపారస్థులు బంద్కు మద్దతు ప్రకటించారు. దుకాణాలు, షాపింగ్ మాల్స్ మూసి ఉంచారు. పుదుచ్చేరిలోబంద్ ప్రభావ ఎక్కువ గానే ఉంది. ఆటోలు. బస్సులు రోడ్లపై రాలేదు. దుకాణాలను ్న బంద్ చేసి వ్యాపార స్తులు బంద్కు మద్దతు తెలిపారు.

ఒడిశా రాజధాని భువనేశ్వర్లో సీఐటీయూ ఆధ్వర్యంలో రోడ్లను దిగ్బంధించారు. ఎర్ర జెండాలను చేతపట్టుకొన్న కార్య కర్తలు కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా పెద్దపె ట్టున నినాదాలు చేశారు. మోదీ సర్కార్ కార్మికులకు వ్యతిరే కంగా ఆదానీ, అంబానీలకు మద్దతుగా పనిచేస్తోందని ఆరో పించారు. కనీస పెన్షన్ 9వేల రూపాయలు చేయాలన్న తమ డిమాండ్ను పట్టించుకోవటం లేదని మండిపడ్డారు. భారత్ బంద్కు పశ్చిమ బెంగాల్ ఆర్టీసీ బస్సు డ్రైవర్లు వినూత్నంగా సంఘీభావం ప్రకటించారు. సిలిగురిలో ఆర్టీసీ బస్సు డ్రైవర్లు హెల్మెట్లు ధరించి విధుల్లో పాల్గొన్నారు. . జాదవ్పుర్లో జాదవప్పుర్లలో రైలు రై రోకో నిర్వహించారు. ఎర్రజెండాలు పట్టుకొని రైలుట్రాక్పై బైఠాయించిన లెఫ్ట్ కార్యకర్తలు రైళ్ల రాకపోకలను అడ్డుకు న్నారు. మరికొందరు! కొందరు కార్యకర్తలు కొత్త కార్మికచట్టాలను వ్యతి రేకిస్తూ ప్రదర్శన నిర్వహించారు.

# తహవర్ రాణాకు కస్టడీ పొడిగింపు

● 26/11 ముంబై ఉగ్రదాడి కేసులో నిందితుడు తహవర్ రాణా

**న్యూఢిల్లీ, జులై 9ఆంధ్ర ప్రగతి:**

26/11 ముంబై ఉగ్రదాడి కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న తహవర్ రాణా జ్యుడీషియల్ కస్టడీని ఢిల్లీలోని పాటియాలా హౌస్ కోర్టు మరోసారి పొడిగించింది. బుధవారం ముగిసిన కస్టడీ గడువు నేపథ్యంలో రాణాను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా కోర్టు ముందు హాజరుపరచగా, ఆగస్టు 13 వరకు కస్టడీని పొడిగిస్తూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది.

ఈ కేసుకు సంబంధించి జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ఇటీవల రాణాపై అనుబంధ ఛార్జిషీట్‌ను దాఖలు చేసింది. దర్యాప్తులో భాగంగా సహ నిందితుడు డేవిడ్ కోల్‌మన్ హెడ్లీతో రాణా జరిపిన టెలిఫోన్ సంభాషణల రికార్డింగ్‌లతో సరిపోల్చేందుకు అధికారులు ఇప్పటికే రాణా గొంతు, చేతిరాత నమూనాలను సేకరించారు. దాడుల కోసం లక్ష్యాలను ఎంపిక చేసేందుకు హెడ్లీకి అవసరమైన మ్యాప్‌లు, సూచనలతో కూడిన చేతిరాత నోట్లను రాణానే అందించాడని ఎన్ఐఏ అనుమానిస్తోంది.

అయితే, ఎన్ఐఏ విచారణలో రాణా తనపై ఉన్న ఆరోపణలను పూర్తిగా ఖండించాడు. ముంబై దాడుల ప్రణాళికతో గానీ, వాటిని అమలు చేయడంతో గానీ తనకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నాడు. తన చిన్ననాటి స్నేహితుడైన హెడ్లీనే రెక్కీ, ప్రణాళిక మొత్తం చూసుకున్నాడని, ఈ దాడికి పూర్తి బాధ్యత అతడిదేనని రాణా తెలిపాడు. విచారణ సమయంలో తాను ముంబై, ఢిల్లీతో పాటు కేరళకు కూడా వెళ్లినట్లు అంగీకరించాడు. ఒక పరిచయస్తుడిని కలిసేందుకే కేరళ వెళ్లినట్లు చెప్పి, ఆ వ్యక్తి వివరాలను అధికారులకు అందించాడు.పాకిస్థాన్ సైన్యంలో వైద్యుడిగా పనిచేసిన రాణాను, ఈ కేసులో విచారణ నిమిత్తం అమెరికా నుంచి భారత్‌కు తీసుకొచ్చిన విషయం తెలిసిందే.

# ఢిల్లీకి చేరిన కుర్చీ పంచాయతీ..

● సీఎం సిద్ధూ, డిప్యూటీ సీఎం డీకే హస్తిన పర్యటన

**న్యూఢిల్లీ, జులై 9ఆంధ్ర ప్రగతి:**



కర్ణాటకలో ముఖ్యమంత్రి పదవి మార్పుపై జరుగుతున్న ప్రచారం ఇప్పుడు ఢిల్లీకి చేరింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇద్దరూ ఒకేసారి హస్తినలో పర్యటిస్తుండటంతో రాజకీయ వర్గాల్లో ఊహాగానాలు ఊపందుకున్నాయి. కొందరు ఎమ్మెల్యేలు నాయకత్వ మార్పును కోరుతున్నారనే వార్తల నేపథ్యంలో, ఇద్దరు కీలక నేతలు కాంగ్రెస్ అధిష్టానంతో సమావేశం కానున్నారనే ప్రచారం ఈ ఊహాగానాలకు ఊతమిస్తోంది.అయితే, ఈ పర్యటన పూర్తిగా రాష్ట్ర అభివృద్ధి పనులకు సంబంధించిందేనని అటు సిద్ధరామయ్య, ఇటు డీకే శివకుమార్ స్పష్టం చేశారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన డీకే శివకుమార్, తాను రాష్ట్ర నీటిపారుదల ప్రాజెక్టులకు నిధుల గురించి చర్చించేందుకు వచ్చానని తెలిపారు. మంత్రివర్గంలో ఎలాంటి మార్పులు ఉండబోవని ఆయన తేల్చిచెప్పారు. "సీఎం సిద్ధరామయ్య రక్షణ మంత్రితో సమావేశం కోసం వచ్చారు. మా పర్యటనలన్నీ అభివృద్ధి కోసమే" అని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ కోరానని, ఆయన పాట్నా పర్యటన నుంచి తిరిగి రాగానే కలుస్తానని డీకే వివరించారు.మరోవైపు, పార్టీ కర్ణాటక ఇన్‌చార్జ్ రణ్‌దీప్ సుర్జేవాలా బెంగళూరులో ఎమ్మెల్యేలతో సమావేశమవుతున్నారు. దీనిపై డీకే స్పందిస్తూ, జిల్లా స్థాయిలో పార్టీని పునర్‌వ్యవస్థీకరించాలని అధిష్టానం కోరుతోందని, దానిపైనే సుర్జేవాలా కసరత్తు చేస్తున్నారని చెప్పారు. 2023లో కాంగ్రెస్ ఘన విజయం సాధించినప్పటి నుంచి సీఎం పదవిపై చర్చ కొనసాగుతూనే ఉంది. అప్పట్లో కుదిరిందని చెబుతున్న ఒప్పందం ప్రకారమే మార్పు జరగనుందనే వాదనలు వినిపిస్తున్నా, కాంగ్రెస్ దీనిపై అధికారికంగా స్పందించలేదు. నేతలు అభివృద్ధి పనులని చెబుతున్నప్పటికీ, ఒకేసారి ఇద్దరూ ఢిల్లీలో ఉండటం కర్ణాటక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# మంత్రుల తీరుపై సిఎం అసహనం..!

**(మొదటి పేజి తరువాయి)**

జరుగుతున్న పరిణామాలపై ప్రతి మంత్రీ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గతంలో కాంగ్రెస్ పార్టీతో రాజకీయాలు చేస్తే కేవలం సబ్జెక్టు మాత్రమే ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. ప్రస్తుతం దుష్ప్రచారం ఎక్కువైందని, మహిళలపై అసభ్య పదజాలం మాట్లాడుతున్నారని మంత్రులకు సీఎం వివరించారు. ఏడాది వ్యవధిలో నిత్యావసరాల ధరలు గణనీయంగా తగ్గించాం అని సీఎం చంద్రబాబు చెప్పారు. నిత్యావసర ధరలు తగ్గించి ప్రజలకు లబ్ధి చేకూర్చడంలో మంత్రివర్గ ఉపసంఘం బాగా కృషి చేసిందని ప్రశంసించారు. చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమయ్యారన్నారు. ఏపీలో ఏ నిత్యావసర వస్తువు ధర ఎంత మేర తగ్గిందో కేబినెట్‌లో సీఎం చంద్రబాబు స్వయంగా చదివి వినిపించారు. ఇండోసోల్‌కి భూములు వద్దని రైతులను రెచ్చగొట్టించిందే వైఎస్ జగన్ అని, అదే జగన్ పరిశ్రమలు తరలిపోతున్నాయ్ అంటూ తన మీడియాలో తప్పుడు రాతలు రాయిస్తున్నాడని మండిపడ్డారు. వైసీపీ కుట్రలను

# మాజీ సీఎం జగన్ రాకతో బంగారు పాల్యం జనసంద్రం



**బంగారు పాల్యం జులై 9ఆంధ్ర ప్రగతి:**

బంగారుపాలెం జన చంద్రంతో జగన్ రాక ప్రజల్లో ఆనంద భాష్మాలు అడుగడుగునా ఆంక్షలు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు పర్యటనకు రాకుండా రైతులను అడ్డుకుంటున్న పోలీసులు

పోలీసులు నిర్బంధనలో బంగారు పాల్యం మార్కెట్ యార్డ్ బంగారుపాలెం వైపు వస్తున్నా వాహనాల్లో బయట ప్రాంతంలో నిలిపివేస్తున్న పోలీసులు

రైతులను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను నిర్బంధించారు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్

ఇది చాలా అప్రజా స్వామికం ఇంత దారుణం కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రజాభిప్రాయం తెలియజేశారు మా నాయకుడిని మేము చూడటానికి వెళితే ఆపిస్తున్న పోలీసులు పై అందరూ కలిసి తిరగబడితే ఏం చేస్తారు చూద్దాం అంటున్న ప్రజలు ఆలోచించండి పోలీసులకి వదిలేస్తాం మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కేవలం 500 మంది రైతులు మాత్రమే నష్టపోయారన జీవో విధిస్తున్నారు ప్రజా అభిప్రాయం దీనిని జెడ్ ప్లస్ జెడ్



సెక్యూరిటీ ఇవ్వడమా అంటారా జగన్ రక్షణ కోసం లేని రోపార్టీ మరోసారి భద్రత వైపుల్యం జెడ్ ప్లస్ పద్ధతి కలిగిన జగన్ సరిపడా భద్రతను కల్పించని కూటమి ప్రభుత్వం వైసిపి నాయకులు తెలియజేయడం మాజీ ముఖ్యమంత్రి గారు వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు బంగారుపాలెం పర్యటన విచ్చేసిననేపథ్యంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు ఆయనపై అభిమానంతో చూడడానికి వస్తే వారిపై ఇంత అరేచకమా ఆయన సరే జగనన్న పై ఉన్న అభిమానాన్ని ఎవరు ఆపలేరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వీడేది,లేదు ఎవరి ప్రోత్సవలం తో అధికారులు ఇలాంటి చర్యలు తీసుకుంటున్నారు జగనన్న పై అభిమానంతో వచ్చిన యువకునిపై కచ్చ కట్టి ఇలా చేయడం ఎంతవరకు న్యాయమంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# మామడి రైతులను పట్టించుకోని ప్రభుత్వం

**(మొదటి పేజి తరువాయి)**

రైతులు ఇక్కడికి రాకుండా బెదిరించారని.. చివరకు టూవీలర్లపై వచ్చిన వారిని కూడా అడ్డుకున్నారన్నారు. ఇక్కడికి కేవలం 500 మంది మాత్రమే రావాలని ఎందుకు అన్నారు. ఎందుకీ ఆంక్షలు అని ప్రశ్నించారు. అయినా ఇక్కడికి వేల మంది రైతులు వచ్చి, వారి ఆవేదన చెప్పుకున్నారని.. ఏ పంటకు కనీస గిట్టుబాటు- ధర లేదన్నారు. వరికి కూడా ధర లేదని.. కనీసం రూ.300కు తక్కువకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. వరి, పెసర, జొన్న.. చివరకు మామిడి రైతులకు కూడా కనీస గిట్టుబాటు ధర రావడం లేదని.. ఒక్క మన రాష్ట్రంలో తప్ప, వేరే రాష్ట్రంలో అయినా కిలో మామిడి రూ.2కి దొరుకుతుందా? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వానికి నా సూటి ప్రశ్న. ఎందుకు ధర లేదు? అని జగన్ ప్రశ్నించారు. ఇదే మామిడికి మా ప్రభుత్వ హయాంలో కిలో రూ.22 నుంచి రూ.29 వరకు అమ్ముకున్నారని గుర్తు చేశారు. కొనుగోళ్లలో ఎందుకంత జాప్యం? అని చంద్రబాబు ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.. 'ఏటా మామిడి కొనుగోలు ఉంటు-ంది. దాన్ని మే మొదటి వారంలో మొదలుపెట్టాలి. కానీ, ఆ పని ఎందుకు చేయలేదు? జూన్ రెండో వారం తర్వాత మామిడి కొనుగోలు చేయడంతో.. మొత్తం పంట మార్కెట్‌ను ముంచెత్తింది. దీంతో కంపెనీలు ధరలు తగ్గించాయి. దీంతో మామిడి రైతులకు దిక్కు తోచడం లేదు. చిత్తూరు జిల్లాలో 52 పల్ప్ కంపెనీలు ఉన్నాయి. కానీ రైతులకు ధర రావడం లేదు. నిజంగా ఆ ధరకు ఎంత పంట కొన్నారు. కానీ, ఈ ప్రభుత్వం కంపెనీలు కిలోకు రూ.8 ఇస్తుంటే, ప్రభుత్వం మరో రూ.4 చొప్పున ఇస్తోందని చెబుతున్నారు. మరి ఇక్కడ ఆ ధరకు ఎంత పంట అమ్ముడుపోయింది. అదే పొరుగున్న ఉన్న కర్ణాటకలో కుమారస్వామి కేంద్రానికి లేఖ రాస్తే.. కిలో మామిడి రూ.16 చొప్పున కొన్నారు. ఇక్కడ 76 వేల మంది రైతులు మామిడి సాగుమీద బతుకున్నారు. 6.45 లక్షల టన్నుల పంట పండింది. ఇక్కడ 2.20 లక్షల ఎకరాల్లో మామిడి సాగు చేశారు. నాడు కిలో రూ.29. మరి నేడు? మా ప్రభుత్వ హయాంలో కిలో మామిడి రూ.29 కి కొంటే, ఇప్పుడు కనీసం రూ.12 కూడా రావడం లేదు. ఇంకా రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కూడా అందడం లేదు. నాడు ఆర్బీకే వ్యవస్థ ప్రతి అడుగులో రైతులకు తోడుగా ఉండేవి. కానీ, ఈ ప్రభుత్వం ఆ వ్యవస్థను నిర్వీరం చేసింది. ఇవాళ అన్ని వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయి. ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. ఇప్పటి-కై-నా ప్రభుత్వం మొద్దు నిద్ర వదలాలి. మొత్తం పంటను ప్రభుత్వం స్వయంగా కొనుగోలు చేసి, మామిడి రైతులను ఆదుకోవాలి. లేని పక్షంలో రైతుల పక్షాన నిలబడి పోరాడుతాం. ఇదే నా హెచ్చరిక. అసలు మీరు మనుషులేనా?. ప్రభుత్వం ఇంత క్రూరంగా వ్యవహరిస్తోంది. ఎందుకు రైతులను రానీయకుండా అడ్డుకుంటోంది? దాదాపు 1200 మంది రైతులను అదుపులోకి తీసుకున్నారు. ఇక్కడ ఒకరి తల పగలగొట్టారు. అసలు మీరు మనుషులేనా? ఎవరికి ఏ సమస్య వచ్చినా జగన్ పలుకుతున్నాడు. మిర్చి, పొగాకు, మామిడి రైతుల సమస్యలపై జగన్ మాత్రమే మాట్లాడుతున్నాడు. ఇంకా ఎవరికి ఏ సమస్య వచ్చినా, జగన్ ముందు ఉంటున్నాడు. వచ్చేది జగన్ ప్రభుత్వమే. ఇది గుర్తు పెట్టుకోండని జగన్ వ్యాఖ్యానించారు.

# రాజధాని నిర్మాణ వేగమే లక్ష్యం

**(మొదటి పేజి తరువాయి)**

. తోట చంద్రయ్య కుమారుడికి ఉద్యోగం ఇవ్వాలనే ప్రతిపాదనకు మంత్రివర్గం అంగీకారం తెలిపింది. అమరావతిలో వరల్డ్ ఎకానమీ ఫోరం నిర్మాణ ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసింది. కుళాయి నీరు అందించేందుకు రూ.10వేల కోట్ల రుణాల సమీకరణకు క్యాబినెట్ అనుమతి ఇచ్చింది. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం ఏర్పాటు ద్వారా రూ.4వేల కోట్ల పెట్టుబడులు వస్తాయని భావిస్తున్నాం. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కుకు అదనంగా 790 ఎకరాల స్థల సేకరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ స్పేస్ పాలసీ 2025-30కి మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. వైకాపా ప్రభుత్వం గ్రీన్‌ట్యాక్స్‌ను దారుణంగా పెంచింది. దాన్ని రూ.3వేల వరకు తగ్గించాం అని పార్థసారథి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర రైతాంగానికి కేబినెట్ తీపి కబురు చెప్పింది. ధాన్యం పాత బకాయిలు రూ.1000 కోట్లలో రూ. 672 కోట్ల నిధులు విడుదల చేయాలని నిర్ణయించింది. ఈ నగదును 24 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ నిధులు రైతుల ఖాతాల్లో వేసే బాధ్యతను పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కి ప్రభుత్వం అప్పగించింది. అందుకోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రజా పంపిణీ అవసరాల కోసం పౌరసరఫరాల సంస్థ ద్వారా గత రబీ సీజన్‌లో ప్రభుత్వం ధాన్యాన్ని సేకరించింది. ఆ క్రమంలో మద్దతు ధరను రైతుల ఖాతాల్లో జమ చేయడంలో జాప్యం జరిగింది. దీంతో రైతులు ఆందోళన చెందారు. ఈ నేపథ్యంలో జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్‌సీడీసీ) నుంచి ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా రూ.1,000 కోట్లు- రుణం తీసుకోవడానికి అనుమతిస్తూ జులై 4వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులు వచ్చిన వెంటనే ధాన్యం బకాయిలను రైతుల ఖాతాల్లో జమ చేసేలా పౌరసరఫరాల సంస్థ అధికారులు చర్యలు చేపట్టనున్నారు. దీంతో ఈ వారంలోనే రైతుల ఖాతాల్లో ఈ ధాన్యం బకాయిల సొమ్ము జమ కానుందని తెలుస్తుంది. మరోవైపు ఈ రోజు ఉదయం రాజధాని అమరావతిలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేబినెట్ పలు కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది. ఇదే అంశంపై మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. రైతులకు ధాన్యం కొనుగోళ్ల బకాయిలు రూ.672కోట్లు- విడుదలకు మంత్రివర్గంలో నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ నిర్ణయం ద్వారా దాదాపు 32 వేల మంది రైతులకు ఈ నిధులు మంజూరు ద్వారా లబ్ధి చేకూరుతోందన్నారు. 24 గంటల్లో రైతుల ఖాతాల్లో పెండింగ్ బకాయిలు జమ చేయాలని అధికారులను ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు.

# నీటి వాటాలపై మీరేం చేశారో.. తేలుద్దాం

**(మొదటి పేజి తరువాయి)**

కదా.. తెలంగాణలో ఆయనకట్టు- ఎందుకు తగ్గించారని ప్రశ్నించారు. నల్గొండకు కోతలు... రంగారెడ్డి కి నీళ్ళు ఇవ్వలేదన్నారు.. గోదావరి నీళ్లు రాయలసీమ తీసుకుపోతే తప్పులేదని అన్నారని చెప్పారు. పొద్దున్న క్లబ్.. రాత్రి ఐతే పబ్బుల్లో చర్చ చేయాలని చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు.. కేసీఆర్.. మీ సుదీర్ఘ అనుభవం తీసుకుంటామని సీఎం పునరుద్ఘాటించారు. మీరు ఏ రోజు చెప్తే.. ఆ రోజు సభ పెడతామని.. స్పీకర్ అనుమతితో నిపుణులను పిలిచే వెసులు బాటు చేస్తామన్నారు. రాజకీయాల్లో ఎలా ఉన్నా.. నిపుణుల అభిప్రాయాలు కూడా సభ నుంచి ప్రజలకు తెలియాలన్నారు.. కేసీఆర్.. ఎప్పుడు అంటే అప్పుడు సభ పెడతామని పునరుద్ఘాటించారు. 9 ఏళ్లలో మీరు చేసిన నిర్ణయాలు.. ఏడాదిన్నర లో మేము చేసిన ప్రయత్నాలు సభలో చర్చ పెడదామన్నారు. మంచి వాతావరణంలో చర్చ చేద్దామని.. ఎవరి గౌరవానికి భంగం కలగకుండా చూసే బాధ్యత తనదని సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్...మీరు రండి. నిపుణులను పిలుస్తాం. మా డాక్యుమెంట్ సభలో పెడతాం. మీరు సూచన చేయండి.. అవసరం అనుకుంటే మార్చుకుంటాం. కేసీఆర్.. ప్రతిపక్ష నాయకుడు. ఆయన ఆరోగ్యం బాగుండాలి అని నేను కోరుకుంటున్న. ఆయన కొడుకు మాత్రం నేనున్న అంటారు. మీ కుటుంబ సభ్యుల లొల్లి ఉంటే కుల పెద్దల్లో.. ఇంటి పెద్దల్లో కూర్చొని మాట్లాడుకోండి. ఎర్రవల్లి ఫామ్ హౌస్ కి మా మంత్రులను పంపిస్తా. కేసీఆర్ ఆరోగ్యం సహకరించక పోతే కుర్చీలో కూర్చోండి. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో మాక్ అసెంబ్లీ పెడదాం. మంత్రులు వద్దు అంటే... నేనే వస్తా. క్లబ్బులు.. పబ్బులకు మేము దూరం. చదువుకునే రోజుల నుండి మేము దూరం. గంజాయి బ్యాచు లను అణచివేతకు మెమో వ్యవస్థ ఏర్పాటు చేశాం. ఐతే అసెంబ్లీ.. లేదంటే మండలి... కాదు కూడదు అంటే ఎర్రవెల్లి ఫార్మ్ హౌస్ కి వస్తా. కానీ పబ్బులకు రాను. ఎవరు పెరిగిన వాతావరణం... వాళ్ళను అటు- ఆలోచించేలా చేస్తుంది. మేము ఊర్లో పెరిగినం. హరీష్ రావు.. శ్రీధర్ బాబుకి ఫోన్ చేసి బెదిరిస్తున్నారు. ప్రజా భవన్...ప్రజలది. మేము వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాడటం లేదు. పాత పది జిల్లాలలో ప్రజలకు వివరించేలా సమావేశాలు పెట్టండి. కడియం శ్రీహరి.. కేకే.. కోదండరాం లాంటి వాళ్ళు చర్చ చేయండి. ఏపీ సీఎం వరద జలాల తీసుకు పోతాం అంటున్నారు. మా నల్గొండ కు..రంగారెడ్డి కి వరద జలాల మేము తీసుకుపోతే మీకు ఏం నష్టం. వరద జలాల లెక్క తేల్చి వాడుకుందాం. మేము వాడుకున్నాకా వరద ఉందా..బురద ఉందా అని తెలుస్తుంది. కాళేశ్వరం కూలింది కాబట్టి మీకు వరద కనిపిస్తుంది. మీకు ఇన్‌ఫ్లుయెన్స్ ఉంది కదా అని మోడీ దగ్గరికి పోతా అంటే ఎలా? డైరెక్ట్ సుప్రీం కోర్టు కేసులు తీసుకోదు. మేము మా బాధ చెప్పుకుంటున్నాం. ఏది కాదన్నప్పుడు మా వ్యూహం మాకు ఉంటదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# డిప్యూటి సిఎంతో మాధవ్ భేటీ

## మర్యాదపూర్వకంగా కలుసుకున్న బిజెపి అధ్యక్షుడు



**అమరావతి,జులై 9ఆంధ్ర ప్రగతి:** మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్‌ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ కలిశారు. ఏపీ రాష్ట్ర బీజేపీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన తర్వాత మర్యాదపూర్వకంగా డిప్యూటీ సీఎంను కలిశారు. ఈ సందర్భంగా మాధవ్‌కు పవన్ శాలువా కప్పి శుభాకాంక్షలు చెప్పారు. ఈ భేటీలో ఇద్దరు పలు కీలక రాజకీయ అంశాలపై చర్చించారు. కూటమి కార్యాచరణ, ప్రభుత్వంలో భాగస్వామ్యం, రాజకీయ సమన్వయంపై నేతలు చర్చించారు. జనసేన-బీజేపీ మిత్రపక్షాల మధ్య సమన్వయం పెంచే దిశగా చర్చలు జరిగినట్లు- తెలుస్తోంది.బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడిగా పీవీఎన్ మాధవ్ ఈరోజు బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. ఏపీ బీజేపీ అధ్యక్ష పదవికి మాధవ్ ఒక్కరే నామినేషన్ వేసిన విషయం తెలిసిందే. మాధవ్‌కు బీజేపీ, దాని అనుబంధ సంస్థల్లో పనిచేసిన అనుభవం ఉంది. మొన్నటివరకు ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న మాధవ్.. గతంలో శాసన మండలిలో బీజేపీ ఎ÷-లోర్ లీడర్‌గా పనిచేశారు. ఆర్ఎస్ఎస్, బీజేవైఎంలో బాధ్యతలు నిర్వర్తించారు. బీజేపీ సీనియర్ నేత, దివంగత చలపతిరావు కుమారుడు మాధవ్ అన్న విషయం తెలిసిందే.

# ఎల్ఐసి సిబ్బంది సమ్మె సంపూర్ణం, జయప్రదం.

**బీమా చట్టాల సవరణ బిల్లును తీసుకురావద్దు..!**

**ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరచడం తగదు.**

**రిక్రూట్మెంట్, జీఎస్టీ తగ్గింపు, పాత పెన్షన్ విధానం డిమాండ్లను పరిష్కరించాలి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 09:** సిబ్బంది సమ్మె కార్యక్రమంలో ఎల్ఐసి సంఘం కార్యదర్శి రమేష్ బాబు, ప్రెసిడెంట్.వి.రవి శంకర్ శుక్ల మాట్లాడుతూ..ప్రభుత్వ రంగ సంస్థలను, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ విధానాలను తక్షణం విడనాడాలని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం కడప డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి డిమాండ్ చేశారు. అధ్యక్షులు అవధానం శ్రీనివాస్ ఆధ్వర్యంలో డివిజనల్ కార్యాలయం ఎదుట దేశవ్యాప్త పిలుపుమేరకు జరిగిన సమ్మె కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బీమా చట్టాల సవరణ బిల్లును ప్రవేశపెట్టనున్నారని, ఈ ఆలోచన విరమించాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసిలో ప్రభుత్వం తన వాటాలను ఉపసంహరించుకునే కార్యక్రమం మరోమారు చేపట్టనున్నదని, దీని వల్ల సంస్థకు, పాలసీదారులకు ఏ రకమైన ప్రయోజనం లేదని అన్నారు. బీమా ప్రీమియంలపై భారంగా మారిన 18 శాతం జీఎస్టీని తగ్గించాలని ఆయన కోరారు. సంస్థలో పని భారం బాగా పెరిగిందని, 3,4 తరగతుల సిబ్బంది కోసం రిక్రూట్మెంట్ తక్షణం చేపట్టాలన్నారు. దేశంలో రాజస్థాన్, మరో నాలుగు రాష్ట్రాలు కొత్త పెన్షన్ విధానానికి స్వస్తిపలికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్నాయని, ఎల్ఐసి లో కూడా అందరికీ పాత పెన్షన్ విధానమే అమలు చేయాలని అన్నారు. సమ్మెకు సంఘీభావంగా.లియాఫీ నాయకులు ఎం .శ్రీనివాస్ రెడ్డి. తిరు పాలు, ఎం.కే. రామచంద్ర మూర్తి, జే. రామాంజనేయులు, కుమ్మిత శ్రీనివాసులు మాట్లాడారు. ఈ సమ్మె కార్యక్రమం లో యూనియన్ నేతలు డి. హరిప్రియ, ఎ. భువనేంద్ర,పి.సి. రామకృష్ణుడు,టీ.మీ.డి.షాకీర్, సభ్యులందరూ పాల్గొన్నారు.

# పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం ప్రజా పోరాటాలు.!

**31 మంది కార్యవర్గం కౌన్సిల్ తో నూతన సమితి ఏర్పాటు.**

**సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 09:** మంగళవారం జరిగిన సిపిఐ పట్టణ 17వ మహాసభ లో తీర్మానించిన తీర్మానాలను సిపిఐ కార్యాలయంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ సహాయ కార్యదర్శులు భూమని శ్రీనివాసులు లక్ష్మీదేవి తో కలిసి సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలియజేయడం జరిగింది. అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ మంగళవారం సిపిఐ పట్టణ 17వ మహాసభ శ్రీనివాస సెంటర్ నుండి రామకృష్ణ డిగ్రీ కాలేజీ పక్కన ఉన్న వివేకానంద ఆడిటోరియం వరకు 500 మందితో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో పట్టణంలో నెలకొన్న కొన్ని సమస్యలను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ పి రామచంద్రయ్య. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ కే రామాంజనేయులు. సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎన్ రంగనాయుడు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఎస్ బాబా ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో పట్టణంలో కుందు మద్దిలేరు వాగు శామకాలువ మధ్యలో నిలుపుదల చేసిన వరద రక్షణ గోడ త్వరగా పూర్తిచేసి పట్టణము వరద ముంపుకు గురికాకుండా చూడాలని పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీని నిర్మించాలని పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని తీర్మానం చేసి సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నంద్యాల పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం ప్రజా పోరాటాలు ఆందోళనలు నిర్వహించాలని తెలియజేశారు. సిపిఐ పట్టణ కౌన్సిల్ 35 మందితో ఎన్నుకోవడం జరిగింది. సిపిఐ నంద్యాల పట్టణ కార్యదర్శిగా కె ప్రసాద్ సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులుగా భూమని శ్రీనివాసులు లక్ష్మీదేవిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభకు సహకరించిన సిపిఐ నాయకులకు కార్యకర్తలకు విప్లవ అభివందనాలు.

# డోన్ లో వక్ఫ్ బోర్డు బిల్లు గురించి కరపత్రాలు పంపిణీ చేసిన బీజేపీ నాయకులు.

**వక్ఫ్ బోర్డు బిల్లు అంటే ఏమిటి? ఏ సవరణలను ప్రతిపాదించారు?**



**ఆంధ్ర ప్రగతి డోన్ జులై 09:** భారతదేశంలో వక్ఫ్ బోర్డులు అనేవి ఇస్లామిక్ చట్టం ప్రకారం మతపరమైన లేదా దాతృత్వ ప్రయోజనాలకు అంకితం చేయబడిన ఆస్తుల నిర్వహణకు బాధ్యత వహించే చట్టబద్ధమైన సంస్థలు. అవి వక్ఫ్ ఆస్తుల నిర్వహణను పర్యవేక్షిస్తాయి, సమాజ సంక్షేమం కోసం వాటి సరైన వినియోగాన్ని నిర్ధారిస్తాయి. ఈ బోర్డులు భారతదేశంలోని అతిపెద్ద భూ యజమానులలో ఒకటి, దేశవ్యాప్తంగా అనేక ఆస్తులను నియంత్రిస్తాయి.వక్ఫ్ ఆస్తుల నిర్వహణను సంస్కరించే లక్ష్యంతో, వక్ఫ్ (సవరణ) బిల్లు, 2024, ఆగస్టు 8, 2024న భారత లోక్‌సభలో ప్రవేశపెట్టబడింది. వక్ఫ్ అంటే ఇస్లామిక్ చట్టానికి అనుగుణంగా మతపరమైన, ధార్మిక లేదా పవిత్ర ప్రయోజనాల కోసం అంకితం చేయబడిన ఆస్తులు.ఈ బిల్లు ముస్సల్మాన్ వక్ఫ్ చట్టం, 1923 ను రద్దు చేయడానికి మరియు వక్ఫ్ చట్టం, 1995 ను సవరించడానికి ప్రయత్నిస్తుంది, దీనికి యునైటెడ్ వక్ఫ్ నిర్వహణ, సాధికారత, సామర్థ్యం మరియు అభివృద్ధి చట్టం 1995 గా పేరు మార్చారు. బిల్లులో ప్రతిపాదించబడిన కీలక సవరణలలో వక్ఫ్ ఆస్తుల ఏర్పాటు ఉన్నాయి,

# శ్రీ కామేశ్వరి దేవికి ఆషాడమాసం చీర, సారె



**మహానంది, జూలై 9ఆంధ్ర ప్రగతి**

మహానందిలో కొలువైన శ్రీ కామేశ్వరి దేవి అమ్మవారికి మహానందితో పాటు పలు గ్రామాలకు చెందిన మహిళలు చీర, సారె సమర్పించారు. ఆషాడ మాసం పురస్కరించుకొని బుధవారం మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి చీర సారే, పసుపు, కుంకుమ అందించారు. వేద పండితులు చెందూరి రవిశంకర్ అవధాని,ముఖ్య అర్చకులు రాజమాణిక్య శర్మ, ఆలయ సూపరింటెండెంట్ శశిధర్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగ మల్లయ్యల ఆధ్వర్యంలో స్వాగతం పలుకగా శ్రీ కామేశ్వరీ దేవి అమ్మవారికి అందజేశారు.

# ఉచిత మెడికల్ క్యాంప్ ప్రారంభించిన 38వ వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 09:**నంద్యాల టౌన్ స్థానిక 38వ వార్డు వై.యస్.ఆర్ నందు శాంతిరామ్ మెడికల్ కాలేజ్ %a% జనరల్ హాస్పిటల్, విజ్ఞాన్ న్యూస్ ఛానెల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంప్ ను ప్రారంభించిన 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇలాంటి ఉచిత మెడికల్ క్యాంప్ మా వార్డు నందు ఏర్పాటు చేసినందుకు ముందుగా హాస్పిటల్ సిబ్బంది,విజ్ఞాన్ న్యూస్ ఛానెల్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆలాగే ఆయన చేతుల మీదగా అక్కడికి విచ్చేసిన ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇలాంటి కార్యక్రమం వార్డు నందు ప్రతినెల ఏర్పాటు చేయడానికి మా తరపున మా తెలుగుదేశం పార్టీ తరుపున మంత్రి ఫరూక్, వారి తనయుడు ఫిరోజ్ తరుపున ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్న అధిస్తాం అని ఆయన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తాటికొండ మహేష్ బాబు,చిన్న రాముడు, హిమమ్ హుస్సేన్,విజ్ఞాన్ న్యూస్ ఛానెల్ రిపోర్టర్స్,శాంతిరామ్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లను రద్దు చేయకపోతే ప్రభుత్వ పతనం ఖాయం.

**కార్మిక, రైతు సంఘాల నాయకుల హెచ్చరిక.**

**నంద్యాల పట్టణంలో 2000 మంది కార్మిక, రైతు, ఉద్యోగులతో భారీ ర్యాలీ.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 09:** దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ కార్మిక హక్కులను కాలరాస్తూ 44 కార్మిక చట్టాలను కుదింపు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా చేయడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా టేక్కె మార్కెట్ యార్డ్ నుండి గాంధీ చౌక్ వరకు భారీ ర్యాలీ 2000 మంది కార్మిక,ఉద్యోగ, కర్షక, ప్రజలతో నిర్వహించి అనంతరం గాంధీచౌక్ సెంటర్లో బహిరంగ సభ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సిఐటియు పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు లు అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, పట్టణ కార్యదర్శి కే మహమ్మద్ గౌస్, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ బాబు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ రాజశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నాగరాణి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోటమద్దులు జిల్లా కార్యదర్శి పి వెంకట లింగం,రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, సిఐటియు పట్టణ ఉపాధ్యక్షులు పుల్లా నరసింహ లు పాల్గొని మాట్లాడుతూ 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వ హాయంలో పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ కార్మికులను నయా బానిసలుగా చేసే విధానాలను అనుసరిస్తున్నారని అందులో భాగంగానే బ్రిటిష్ కాలం నాటి నుండి ఉన్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా కుదింపు చేయడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, అంతేకాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా చేస్తుందని, దేశంలో లక్షలాదిమంది కార్మికులుగా పనిచేస్తున్న వారికి కనీస వేతనాలు నేటి వరకు అమలుకు నోచుకోవడం లేదని, కార్మికులందరికీ కనిస వేతనాలను అమలు చేయాలని, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ లో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, దేశంలో పెద్ద ఎత్తున పెరిగిపోతున్న నిరుద్యోగాన్ని నిర్మూలించడం కోసం వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను అదుపు చెయ్యాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, వ్యవసాయ కార్మికులకు 200 రోజులు పని దినాలు కల్పిస్తూ రోజువారి కూలీ వేతనాలను 600 రూపాయలు ఇవ్వలని, కార్మికులు చేసే పోరాటానికి రైతులు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున మద్దతు పలకడం జరిగిందని, ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని డిమాండ్ చేశారు.

అనంతరం అంగన్వాడి జిల్లా కార్యదర్శి ఎం నిర్మలమ్మ,నాయకురాలు సునీత,ఆశ వర్కర్ నాయకురాలు షమీమ్, శివమ్మ,మెడికల్ సేల్స్ అండ్ రేప్రెజెంటివ్స్ యూనియన్ నాయకులు చంద్రశేఖర్, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సెక్యూరిటీ గార్డ్స్ నాయకులు నాగన్న, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బాల దుర్గన్న, వివో ఏ జిల్లా కార్యదర్శి తిరుపతయ్య, ఏఐటియుసి నాయకులు భూమని శ్రీనివాసులు, ఓబులేసు లు మాట్లాడుతూ ఏళ్ల తరబడి ప్రభుత్వం అందించే స్కీంలలో పనిచేసే కార్మికులుగా మిగిలిపోతున్నామే తప్ప కనీస వేతనాల అమలుకు నోచుకోవడం లేదని ప్రభుత్వం కనీస వేతనాలను అమలు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యాలను కల్పించాలని చనిపోయిన కార్మికులకు 10 లక్షలు ఇవ్వాలని చనిపోయిన కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని పదవి విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలని పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే ఇవ్వాలని ఈ డిమాండ్ల సాధన కోసం సమ్మెలో పాల్గొని జయప్రదం చేయడం జరుగిందని, ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అన్ని రకాల సమస్యలను పరిష్కారం చేయాలని లేకుంటే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసేందుకు కార్మికులంతా ఐక్యంగా ఉన్నామని హెచ్చరించారు.

అనంతరం సమ్మె కు మద్దతుగాసిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ సిపిఐ జిల్లా కార్యదర్శి రంగ నాయుడు లు పాల్గొని మాట్లాడుతూ కార్మికులను నయా బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోలను రద్దు చేయాలని రైతులకు మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని స్కీమ్ వర్కర్ల అందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఇప్పటికే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కమ్యూనిస్టు పార్టీలు ఎల్లప్పుడూ అండగా ఉంటాయని మీరు చేసేటువంటి పోరాటాల్లో భవిష్యత్తులో ప్రత్యక్ష ఉద్యమంలో పాల్గొని మోడీ ప్రభుత్వానికి, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని అందుకోసం కార్మికులు చేపట్టే ఉద్యమాలకు ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటామని తెలిపారు.

# అదనపు పనులు చేయించే వారిపై చర్యలు తీసుకోవాలి.

**సిపిఎం మండల కన్వీనర్ పీ, పక్కిరి సాహెబ్.**





**ఆంధ్ర ప్రగతి పగిడాల జులై 09:** పగిడ్యాల, నిబంధనలకు భిన్నంగా ఆశ వర్కర్స్ కు సంబంధంలేని పనులు చేయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కన్వీనర్ పి, పక్కిరి సాహెబ్ డిమాండ్ చేశారు, బుధవారం దేశవ్యాప్త కార్మికసమ్మె మండల కేంద్రంలో నిరసన ర్యాలీ తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు సావిత్రి, అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ పీ, పక్కిరి సాహెబ్, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు శోభారాణి, స్వప్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకురాలు ఈశ్వరమ్మ కెవిపిఎస్ జిల్లా నాయకురాలు గంధం విశాలమ్మ. మాట్లాడుతూ.. ఆశ వర్కర్స్ కు సంబంధం లేని పనులు చేయించకూడదని ప్రభుత్వం విడుదల చేసినప్పటికీ పి హెచ్ సి, యూ పి హెచ్ సి స్థాయిలో ఆశా వర్కర్స్ తో అదనపు పనులు చేయిస్తున్నారని, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు, రూము తాళం తీయడం శుభ్రం చేయడం రిజిస్టర్లో సంతకాలు పెట్టి మూమెంట్ రాసిన తర్వాత ఫీల్డ్ వర్క్ కు వెళ్లాలని మరల సెంటర్స్ కి వచ్చి నాలుగు గంటల వరకు ఉండాలని అలా చేయకపోతే జీతాలు ఆపుతామని, ఉద్యోగాల నుండి తొలగిస్తామని అధికారులు బెదిరించటం సరైన పద్ధతి కాదన్నారు. రికార్డ్స్ కొనాల్సిందేనని సొంత ఫోన్ నుండి పనిచేయాలని ఏఎన్ఎం యాప్స్ ను ఆశ సెల్ ఫోనులో డౌన్లోడ్ చేసుకుని పని చేయమని ఒత్తిడి చేయడం ఆపాలని ,మొబైల్ వర్క్ ను శిక్షణ ఫిజికల్ గా ఇవ్వాలని, సెంటర్ క్లీనింగ్ చేయించడం ఆపాలని, ఆస్పత్రులకు గర్భవతులు, బాలింతలను తీసుకు వెళ్లినప్పుడు ఆశ వర్కర్ ను కూడా గర్భవతి వెంట ఉండేటట్లు ఆస్పత్రి అధికారులు అవకాశ కల్పించాలన్నారు, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనాలు ఇవ్వాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్ నీ ఆశలుగా మార్చాలని ,ఒప్పంద జీవోలు విడుదల చేయాలని, ఆశ నియమకాలు ప్రభుత్వమే చేపట్టాలని, ఆశ వర్కర్స్ కు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, పి.హెచ్.సి మీటింగ్స్ టి ఎ, డి ఎ ఇవ్వాలని, ఆశ వర్కర్స్ కు సెలవులు ఇవ్వాలని, సెలవు పెట్టిన వెయ్యి రూపాయలు కట్ చేయడం మానుకోవాలని, తదితర సమస్యలు పరిష్కరించాలన్నారు,లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆశ వర్కర్స్ ను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ శివ రాముడు కి ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు బి రమణమ్మ, సరోజమ్మ, చెంచు నాగమ్మ, ఎన్ వి రవణమ్మ, తదితర ఆశలు పాల్గొన్నారు.

# ప్రపంచదేశాల్లో భారతదేశం వెలుగునిస్తుంది.!

● రాష్ట్ర నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలి ● ఆంధ్రప్రదేశ్ ను శక్తివంతం చేద్దాం.
● ఆంధ్రప్రదేశ్ సంస్కృతి,సాంప్రదాయాలు కళలకు ప్రసిద్ధి ● సంస్థాగత ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుదాం.
● కార్యకర్తలు సైనికుల్లా శ్రమిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకుంటాం. ● బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పి.వి. ఎన్.మాధవ్.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 09:** ప్రపంచదేశాల్లో భారతదేశం అభివృద్ధిలో పయనిస్తూ వెలుగులు నింపుతుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి. ఎన్ మాధవ్ పేర్కొన్నారు.రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా విజయవాడలో ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు చేసిన,ఎంపీలు, ఎమ్మెల్యేలు ,అధ్యక్షులు,కార్యకర్తలు హాజరయ్యారు.నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు పాల్గొని ర్యాలీలో డప్పు వాయిస్తూ,చిందులు వేసి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. బిజెపి జండా పట్టుకొని జై శ్రీరామ్,భారత్ మాతాకు జై అంటూ నినాదాలు చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ఊరేగింపుగా తీసుకొని వెళ్ళడంతో అభిమానులు,కార్యకర్తల కేరింతలు,పూలవర్షం,బారి పూల మాలలు వేసి ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆయన ప్రసంగిస్తూ ప్రపంచదేశాల్లో భారతదేశం అభివృద్ధితో వెలుగులు నింపుతుందన్నారు.దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కూటమి ప్రభుత్వంలో 3 పార్లమెంటు స్థానాలు,8 అసెంబ్లీ స్థానాలు సాధించిందన్నారు.పెద్దలు పురంధరేశ్వరి వివిధ దేశాల్లో తిరిగి భారతదేశం ఔనత్వాన్ని తెలియజేస్తూ దౌత్యం,వ్యాపారపరంగా భారత దేశం శక్తి శాలి అని నిరూపిస్తూ 30 వేల కోట్ల ఎక్స్పోర్ట్ సాధించారని అన్నారు.దేశం అభివృద్ధికోసం ఎందరో నాయకులు నితిన్ గడ్కరీ,జెపి నడ్డా,శ్రీనివాస కుమార్,సత్య కుమార్,సోము వీర్రాజు లతో పాటు దేశ ప్రధాని సైతం కార్యకర్తలుగా ఉంటూ ఉన్నత శిఖరాలకు చేరుకున్నారన్నారు.దేశ,రాష్ట్ర వ్యాప్తంగా సుడిగాలి పర్యటనలు చేసి భారతదేశానికి మంచి గుర్తింపు ఇచ్చారన్నారు.గుజరాత్,కర్ణాటక రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ శక్తివంతంగా కావడానికి ప్రతి కార్య కర్త సైనికుల్లా శ్రమించాలన్నారు.కూటమి ప్రభుత్వంలో భాగస్వాములు కావడంతో సంస్యగత ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుకోవాలన్నారు.రాష్ట్రంలో త్వరలో జరిగే సంస్యగత ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు తో చర్చించి బిజెపి కి తగిన సీట్లు సాధించుకొని తమ అభ్యర్థులను గెలిపించుకోవడానికి అందరూ సహకారం కావాలన్నారు.ప్రజల మన్ననలు పొందాలంటే ఏమి చేయాలో ఆలోచన చేయాలన్నారు.ఆంధ్ర ప్రదేశ సంసృతి,సాంప్రదాయాలు,కళలకు ప్రసిద్ధి అన్నారు.రాష్ట్ర నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలంటే సంస్యగత ఎన్నికల్లో సత్తా చాటుకుంటే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని అన్నారు.రాష్ట్రంలోని ప్రతి నియోజక వర్గంలో సంస్యగత ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు పోటీ చేస్తారన్నారు.అధిష్టానం ఎవరికి సంస్యగత ఎన్నికల్లో సీట్లు కేటాయించినా జిల్లా అధ్యక్షుల సహకారంతో ప్రతి అభ్యర్థి విజయానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు ప్రసంగించారు.



# మీ ఇంట్లో మహిళలు లేరా ఏంటా మాటలు.!

● మహిళలు సంకరజాతి అనేందుకు మీకు నోరేలా వచ్చింది.
● మహిళల రక్షణకు ప్రత్యేక చట్టం కోసం ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్తాం.
● చెల్లి జోలికి వస్తే నరికేయాలి గాని నువ్వేం చేశావ్ జగన్.● ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జూలై 09:** అన్నమయ్య కీర్తనలు, మొల్ల తెలుగులో రచించిన రామాయణం, విశ్వనాథ సత్యనారాయణ ఇలా ఎంతో మంది రచయితలు, కవులు ఇక్కడి పుణ్య భూమిలో ఉంటూ తెలుగు భాషను ముందుకు తీసుకెళ్లారు. తెలుగు భాష ఔనత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహానుభావులు ఉన్నారు. అంత చక్కటి తెలుగు భాషను వైసీపీ నాయకులు బూతులతో మహిళలను కించపరిచే విధంగా మాట్లాడడం భాధేస్తోందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.బుధవారం హైదరాబాద్ ఎన్ టి ఆర్ ట్రస్ట్ భవనంలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ వైసీపీ నాయకుడు సజ్జల రామకృష్ణా రెడ్డి ఇక్కడే చదివారు, ఈ స్కూల్ స్టూడెంటే, మహిళలను పిచాసులు, సంకరజాతి అని అంటారు. మా జాతి సంకరజాతి అయితే మీ మహిళలు, మీ కుటుంబ మహిళలు ఏ జాతి మహిళలు అని బైరెడ్డి శబరి ప్రశ్నించారు.
అమరావతి మహిళలు అందరూ వేశ్యలు అంటారు, ఇదే మాట మీ చెల్లిని, తల్లినీ అంటే ఊరుకుంటారా, తిరుపతి, కడపలో పిహెచ్ ఈ లు చేశాం అంటారు. శాంతియుతంగా నిరసన చేసే మహిళలపై బీరుబాటిళ్లతో దాడి చేస్తారు, ఇదా రాజకీయం అంటే మీరు మహిళలను కించపరిచే రాజకీయాలు చేయాలని అనుకుంటే మీకు మూడినట్టేనని వైసీపీ నాయకులకు బైరెడ్డి శబరి హెచ్చరించారు.తల్లికి, చెల్లికి గౌరవం ఇవ్వని ఆనాటి సీఎం వై ఎస్ జగన్ ఇప్పుడు మాత్రం మహిళలను గౌరవిస్తారని, మన రాష్ట్రంలో మేము మహిళలం కాదు, కేవలం వై ఎస్ భారతీ మహిళా అనుకుంటున్నారేమో అని ఆమె అన్నారు. వైసీపీలో ఉన్నవారు కొందరు వై ఎస్ షర్మిల గురించి నోరు పారేసుకున్నా స్పందన ఉండదు, ఏదో జాతి, ఏదో నీతి, నీతిలేని జాతిలేని మనిషి చీర కట్టుకున్న మగాడు అని ఎవడో వైసీపీ కార్యకర్త షర్మిల గురించి మాట్లాడుతుంటే ఏ అన్నకైనా నరికేయాలి అనే కోపం వస్తుంది. తల్లి గురించి కూడా మాట్లాడినా కానీ జగన్ ఏమి మాట్లాడలేదు. స్పందించలేదు. ఇన్ని జరుగుతున్నా, మాట్లాడుతున్నా ఆ స్కూల్ ప్రిన్సిపాల్, గురు ఎందుకు, ఏమీ మాట్లాడడం లేదని ఆమె నిలదీశారు.
ఈనాడు తెలుగుదేశం పార్టీలో మహిళలపై ఎవరు సోసియల్ మీడియాలో చిన్న పోస్ట్ పెట్టినా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ చర్యలు తీసుకుంటున్నారని, అది టీడీపీ గొప్పదనం, టీడీపీ మహిళలకు పెద్ద పీట వేస్తున్నారని, ఆనాడే దివంగత ఎస్ టి ఆర్, నేటి సీఎం చంద్రబాబు మహిళలను గౌరవిస్తు ఆస్తిలో సమాన వాటా, స్థానిక ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్స్ కల్పించి భరోసా ఇచ్చారని, మహిళలపై అఘూత్యాలకు పాల్పడుతున్న వారిపై వెంటనే సీఎం చంద్రబాబు కఠిన చర్యలు తీసుకుంటున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. మహిళలపై దాడులు చేసిన, కించపరిచే విధంగా మాట్లాడినా చర్యలు తప్పవని, మహిళల రక్షణకు ప్రత్యేక చట్టం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దృష్టికి తీసుకెళ్లుతామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్పష్టం చేశారు.

# బాబు షూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని.




**ఆంధ్ర ప్రగతి పాణ్యం జులై 09:** పాణ్యం మండలం పరిధిలోని భూపనపాడు గ్రామంలో "బాబు షూరిటీ ‌ మోసం గ్యారంటీ" కార్యక్రమంలో భాగంగా పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఇంటింటికి వెళ్లి మహిళలతో, వృద్ధులతో మాట్లాడారు. ఎవరిని అడిగిన కూడా సంక్షేమ పథకాలు అమలు కావడం లేదు ప్రతిదాంట్లో కోతలు పెట్టి పథకాలు కొందరికె ఇస్తున్నారు. అని వాపోయారు.. అలాగే ఒక్కరికి కూడా కొత్త పింఛన్లు ఇవ్వలేదని తమ గోడువెళ్లబోసుకున్నారు. చంద్రబాబు నాయుడు చేసిన మోసాలను ప్రజలు గమనించాలని గుర్తు చేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన క్యూఆర్ కోడ్ ను ప్రజలతో స్కాన్ చేయించి చంద్రబాబు చేసిన మోసాలను తెలుసుకోవాలని అన్నారు. పూర్తిస్థాయిలో నాయకులు,కార్యకర్తలు, గ్రామంలో పర్యటించేందుకు కమిటీలు ఏర్పాటు చేసమని తెలిపారు ప్రతి గ్రామంలో 9 మంది కమిటీ సభ్యులు ఉంటారు రెండు గ్రామాలకు ఒక పరిశీలకులను నియమించినట్టు వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాణ్యం మండల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## స్కీమ్ వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.



**ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు జూలై 09:** బండి ఆత్మకూరు మండలంలో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో దేశవ్యాప్త కార్మిక సమ్మె మండల కేంద్రంలో నిరసన ర్యాలీ తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకుడు రత్నమయ్య మండల నాయకులు రాజులు మాట్లాడుతూ.. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 10 గంటలకు పెంచడం యజమానులకు కార్పొరేట్లకు అనుకూలంగా మార్చే ప్రయత్నం చేస్తుందని కార్మికులు కలిసికట్టుగా పోరాడతారని తెలిపారు అంగన్వాడీ యూనియన్ నాయకురాలు వెంకటరమణమ్మ వసంత ఆశ యూనియన్ నాయకురాలు భాగ్యమ్మ సువర్ణమ్మ సుశీలమ్మ లు మాట్లాడుతూ స్కీం వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. స్వచ్ఛభారత్ కార్మిక సంఘం నాయకుడు సీను మహేష్ ను మాట్లాడుతూ కనీస వేతనాలు ఇచ్చి పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు డేవిడ్ మండల నాయకుడు సుబ్బారాయుడు లో మాట్లాడుతూ కార్మిక కర్షక వ్యతిరేక విధానాల పంపిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించేంతవరకు పోరాడాలని కోరారు కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ ఆయాలు ఆశలు స్వచ్ఛభారత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను జయప్రదంగా నిర్వహించారు.

# సమస్య తెలిసింది అంటే ఆయన ముందు ఉంటాడు అంతే

## 38వ వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 09:** నంద్యాల పట్టణంలోని 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు సచివాలయం సమీపం లో మంచి నీటి పైపులైన్ లీకేజీ ఆయి దాదాపుగా 5రోజులు అయ్యిన అధికారులు ఎవ్వరు కూడా పట్టించుకునే పాపాన పోలేదు అని అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. అని విషయం తెలుసుకున్న ఇంచార్జ్ బుగ్గరాముడు వెంటనే స్పందించి రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ ఎండి.ఫరూక్, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎం డి.ఫిరోజ్ రాష్ట్ర యువ నాయకుడు ఎన్ ఎండి.ఫయాజ్ ఆదేశాలతో మున్సిపల్ కమిషనర్ కి సదరు విషయాన్ని తెలియపరచి వెంటనే మున్సిపల్ సిబ్బంది ద్వారా పైపులైన్ లీకేజీ పనులు రేపేరి చేపించడం జరిగింది అని ఆయన అన్నారు.అక్కడ ఉన్న స్థానిక ప్రజలు తెలుగుదేశం పార్టీకి కృతజ్ఞతలు తెలియజేసీ ఎంతో హర్షం వ్యక్తం చేశారు.

# పాణ్యం నియోజకవర్గం వైసిపి విస్తృత స్థాయి సమావేశం.

## బాబు షురూటీ - మోసం గ్యారంటీ.



**ఆంధ్ర ప్రగతి పాణ్యం జులై 09:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే... చంద్రబాబు చేసిన మోసాలు తెలుస్తాయి. వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి. పాణ్యం మండల పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి అధ్యక్షతన "బాబు షురూటీ ‌ మోసం గ్యారంటీ" పాణ్యం మండలం విస్తృత స్థాయి సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి హాజరయ్యారు. అదేవిధంగా మండల స్థాయి మరియు గ్రామస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేయాలని గ్రామ గ్రామానికి ప్రచారం చేయాలని పార్టీ నేతలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాణ్యం మాజీ జడ్పీటీసీ సద్దల సూర్యనారాయణ రెడ్డి, ఎంపీపీ హుస్సేన్ బి,కరుణాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ లు పార్వతమ్మ, వెంకటేశ్వర్లు, సుమంత్ రెడ్డి, తోగర్చేడు శ్రీనివాస్ రెడ్డి, గగ్గటూర్ శ్రీనివాస రెడ్డి, మద్దూరు శ్రీనాథ్ రెడ్డి, భూపనపాడు రామలక్ష్మయ్య,వెల్డింగ్ చాంద్, సద్దల సుజిత్ రెడ్డి , అనుపూర్ వీరయ్య, గగ్గటూర్ చంద్ర శేఖర్ రెడ్డి , కందికయపల్లె రామచంద్రుడు, పాల పుల్లయ్య, చెంచు సుబ్బారాయుడు, సత్యాలు, పిన్నాపురం కిట్టు, తమరాజుపల్లె శేషారెడ్డి, ఆలమూరు భాష, గోరుకల్లు హుస్సేనీ మరియు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ మధుసూదన్ రావుకు ఛాలెంజ్ విసిరిన.. కత్తి శ్రావణి రెడ్డి..!

- పొలం నాది కాదని నిరూపిస్తే...పొలం నుంచి స్వచ్ఛందంగా వెళ్లిపోతా.!
- 110 సర్వే నంబర్ నీ పొలం అని రుజువు చేస్తావా.
- డాక్టర్ మధుసూదన రావు,బొగ్గరపు నాగరాజులు 420 మోసగాళ్ళు.
- చీటింగ్ చేయకపోతే వేల కోట్లు ఆస్తులు ఎక్కడివి.
- సేల్ డీడ్ రద్దు చేసుకో...ఊరుకునే ప్రసక్తిలేదు.
- కత్తి శ్రావణి 30 కోట్ల ఆస్తిని కబ్జా చేసిందని నిరూపించగలవా.?
- నా స్థలం జోలికి వస్తే ఆసుపత్రి వద్ద ధర్నా చేస్తా.
- ఈ స్థలం నిదైతే ...స్థలం వద్దకు ఎందుకు రాలేకపోతున్నావు.
- మా పూర్వీకులనుంచి నీవు కొనుగోలు చేసినట్లు నిరూపించగలవా.
- డబ్బు,అధికారం,అంగ బలముందని బయటపెడితే బయటపడే రకం కాదు.
- నిన్ను,నీ భార్యను,నీ కొడుకును దోషులుగా నిరూపించకపోతే
- నా పేరు కత్తి శ్రావణి రెడ్డే కాదని సవాల్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 09:** శివారులోని రైతునగర్ లోని 110 సర్వే నంబర్లో పొలం నాదికాధని నిరూపిస్తే పొలం నుంచి శాశ్వితంగా వెళ్లిపోతానని కత్తి శ్రావణి రెడ్డి ఛాలెంజ్ విసిరారు.రైతునగర్లోని 110 సర్వే నంబర్లోని పొలంలో కత్తి శ్రావణి మీడియా సమావేశంలో డాక్టర్ మధుసూదనరావు కు ఛాలెంజ్ విసిరారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొద్దిరోజుల క్రితం నాపై ఒక పత్రికలో కత్తి శ్రావణి 30 కోట్ల విలువైన స్థలం కబ్జా చేసిందని,కోర్టులో కేసులు ఉన్నాయని,పరువు నష్టం దావాలు ఉన్నాయని,అక్రమంగా కబ్జా చేసి బోరు,సి.సి.కెమెరాలు ఏర్పాటుచేశారని నా పై వార్తలు వచ్చాయన్నారు.కత్తి శ్రావణి కి కబ్జా చేసే ధైర్యం లేదని,వాస్తవాలు చెప్పే ధైర్యం మాత్రమే ఉందన్నారు.గతంలో జరిగిన రెండు మీడియా సమావేశాల్లో ఈ భూమిపై వివరాలు ఉన్న డాక్యుమెంటు చూపించానన్నారు.ఈ స్థలంపై మా పూర్వీకులు 1956 నుంచి భూ హక్కు కల్గిన వారన్నారు.ఈ స్థలం కత్తి శ్రావణి ది కాదు నాది,నది అని డాక్టర్ మధుసూదన రావు అంటున్నారని ఆయనది అయితే డాక్యుమెంట్స్ ఎందుకుచూపించ లేకపోతున్నారని ప్రశ్నించారు.డాక్టర్ మధుసూదన రావుకు మా పూర్వీకులు అమ్మినట్టు మీ వద్ద ఉన్న డాక్యుమెంట్స్ లో ఒక్క సంతకం ఉంటే చూపించాలని ఛాలెంజ్ విసిరారు. ఈసి లో సంతకాలు ఉంటే ఇక్కడనుంచి వెళ్ళిపోవడానికి సిద్ధం అన్నారు.డబ్బు,అంగబలం,పలుకుబడితో కేసులు వేస్తే బయటపడే రకం కాదన్నారు.న్యాయ పరంగా నా భూమిని ఎలా కాపాడుకోవాలో తెలుసన్నారు.మహిళ అని చూడకుండా భయబ్రాంతులకు గురిచేస్తే వెనకడుగు వేసే ప్రసక్తి లేదన్నారు.నిజంగా నీ పొలం అయితే నేను వాచ్ మెన్,బోరు,సి.సి.కెమెరాలు ఏర్పాటుచేస్తుంటే ఎందుకు రాలేకపోతున్నావు చెప్పాలన్నారు.నిన్ను,నీ బావమరిది పేరు చెప్పుతేనే ప్రజలు భయపడుతున్నారని,మీ లాంటి 420 చిత్ర నుంచి నా పొలం కాపాడుకోవాలని నా పొలం చుట్టూ కంచె వేసుకున్నానని అన్నారు.వాస్తవానికి మీ దెబ్బకు చుట్టూ పక్కల పొలంవారు సైతం కంచె వేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.సచివాలయం ఉద్యోగి వేణు గోపాల్ రెడ్డి పై కేసు పెట్టించిన ఘనత నీకే దక్కుతుందన్నారు.అసలుకు ఆయనను నువ్వు చూసావా,ఎక్కడ చూశావు,ఈ పొలంలో ఉన్నప్పుడు చూసావా అని ప్రశ్నించారు.20 మంది గూండాలు పొలంలో ఉన్నారని చెపుతున్నాయి సాక్ష్యం చూపిస్తారా అని ప్రశ్నించారు .110 సర్వేలో ఆయనను చూసినట్టు అనవసరంగా నిందలు వేసి కేసులు పెట్టడం మంచి పద్ధతి కాదన్నారు.కత్తి శ్రావణి కి ఏ అధికారులు సహాయం చేయకుండా సచివాలయ ఉద్యోగిపై కేసులు పెడితే ఎవరు రారని కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు.ఈ రోజు మీడియా సమావేశం పొలంలో పెడుతుంటే కొందరు మీడియా మిత్రులకు తెలిసిన వారితో ఫోన్లు చేయించే అక్కడికి వెళ్లవద్దని చెప్పడం నీ నీచ బుద్ధికి నిదర్శనం అన్నారు.వైసిపి ప్రభుత్వ హయంలో అధికారుల తో లాలూచీ పడి చీటింగ్ బుద్దులు ప్రదర్శనలు మానుకోవాలన్నారు.నివు,నీ బావమరిది బొగ్గరపు నాగరాజు భూ కబ్జా ల భాగోతం త్వరలో బయటపెడతా కాచుకో అని సవాలు విసిరారు.420 పనులు చేయకపోతే వేల కోట్ల ఆస్తులు ఎక్కడనుంచి వచ్చాయో చెప్పాలన్నారు.మా పూర్వీకులు 5 ఎకరాల 61 సెంట్ల భూమిని కత్తి వీరభద్రా రెడ్డి వారసులు కొన్నారని అన్నారు.ఇప్పటికైనా మించిపోయింది లేదు ఇది నీ పొలము అంటున్నావు కదా నేను ఆళ్లగడ్డ నుంచి వచ్చాను,నివు నంద్యాలలో ఉన్నావు కదా నీ వద్ద ఉన్న డాక్యుమెంట్స్ తీసుకొని రా మీడియా ముందే కూర్చొని ఎవరిది న్యాయం అని తేల్చుకుందాం వస్తావా,వచ్చే దమ్ము,ధైర్యం లేదా చెప్పండి అని పేర్కొన్నారు. నీవు ఇక్కడికి రాలేకపోతే చెప్పు నేను మీ ఆసుపత్రికి వస్తాను రెడీనా అన్నారు.మరో సారి నా స్థలం జోలికి వస్తే మీ ఆసుపత్రి వద్ద ధర్నా చేయడానికైనా సిద్ధం అన్నారు.మా కుటుంబీకులు నిజంగా నీకు అమ్మినట్లు నీవు రుజువు చేస్తే మీ అందరి కాళ్ళు పట్టుకొని తప్పు అయిందని ఒప్పుకొని తప్పుకుంటా దీనికి మీరు సిద్ధమా.ఇటీవల కర్నూలు కు చెందిన ఒక బిజెపి మైనార్టీ నాయకుడు ఫోన్ చేసి ఈ స్థలం డాక్టర్ నాకు అమ్మడం జరిగిందని చెప్పడంతో అమ్మే హక్కు ఆయనకు ఎక్కడిది అని చెప్పడంతో ఫోన్ కట్ చేశారన్నారు.సుబ్బారావు,హరి బాబు,ఓబులమ్మ దగ్గర దొంగతనం చేసి తెచ్చుకోలేదన్నారు.గుంటూరులో ఉండే గుంటుపల్లి హరిబాబు నంద్యాలకు వలసవచ్చారని స్మశానం స్థలం ఆ కుటుంబానికి ఎలా వచ్చిందో తెలుసన్నారు.ఆ వివరాలు సైతం బయట పెడతామన్నారు.స్మశానం అడ్డుపెట్టుకొని కబ్జా ముసుగును కప్పించుకోవాలని చూస్తున్నారని అన్నారు.సేల్ డీడ్ రద్దు చేసుకుంటే సరి లేకుంటే ఊరుకునే పరిస్థితి లేదని హెచ్చరించారు.నాకు నా పొలాన్ని ఎలా కాపాడుకోవాలో తెలుసన్నారు.మానసికంగా ఇబ్బంది పెట్టాలని చూస్తే కోర్టుకు వెళ్లి మీరు చేస్తున్న కబ్జాలు, ఫోర్జరీలు,అక్రమాలు నిరూపిస్తా అన్నారు.వేల కోట్ల ఆస్తులు ఎక్కడనుంచి వచ్చాయో నిరూపిస్తానని అన్నారు.నీ భార్య పై 110 సర్వే నెంబర్ లో 1.53 సెంట్లు దొంగ డాక్యుమెంట్లు సృష్టించినా నీ భార్య పేరును మీడియా ముందు ఎప్పుడూ ప్రస్తావించలేదన్నారు. నీవు ఏమైనా మా నాన్నకు పుట్టావా,మా పూర్వీకులకు బందువా ఈ ఆస్తి నాది అని చెప్పడానికి సమాజంలో గౌరవంగా బ్రతుకు కబ్జాలు చేసి మహిళలను ఇబ్బందిపెట్టే మంచిగా ఉండు అని సలహా ఇచ్చారు.నిన్ను,నీ భార్యను,నీ కొడుకును దోషులుగా నిరూపించకపోతే నా పేరు కత్తి శ్రావణి రెడ్డే కాదన్నారు.అధికారులు,పోలీసులు,రాజకీయ నాయకులు,పెద్ద మనసులు,మీడియా ముందు కు ఇద్దరమూ వద్దాం స్థలం నిదా, నాదా అని డాక్యుమెంట్స్ తీసుకొని పెద్దల ముందు స్థలం ఎవరిదో నిరూపించుకుందాం వస్తావా.మా వారి వద్ద నుంచి స్థలం కొనుగోలు చేసినట్టు నిరూపిస్తే ఆ స్థలంలోకి అడుగుపెట్టను నా ఛాలెంజ్ కు సిద్ధమా అని సవాలు చేస్తూ న్యాయం చేయాలని కోరారు.

---

## ప్రజల మద్దతుతో ముందుకు సాగుతున్న తాటికొండ బుగ్గ రాముడు.

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 09:**సుపరిపాలనలో తొలిఅడుగు - ఇంటింటికి తెలుగుదేశం 8వ రోజున నంద్యాల పట్టణంలోని 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు పాల్గొన్నారు.ఈ సందర్బంగా బుగ్గరాముడు మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మరియు జరుగుతున్న అభివృద్ధి గురించి వివరిస్తూ ముందుకు సాగడం జరిగింది.అదే విధంగా ప్రజలు వివరించే సమస్యలు పై టీడీపీ యాప్ ద్వారా వారి యొక్క సమస్యలను నమోదు చేయడం జరిగింది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాటికొండ మహేష్ బాబు, చిన్న రాముడు,హిమమ్ హుస్సేన్, ఉజార్ బాష, ధనుంజయుడు,శంకర్ తదితరులు టీడీపీ నాయకులు కార్యకర్తలు బూత్ ఇంచార్జ్ లు పాల్గొన్నారు.ం

## ప్రభుత్వ పాఠశాలలకు సమీపంలో మత్తు పదార్థాలు విక్రయిస్తే కేసులే.

సిరివెళ్ల సీఐ దస్తగిరి బాబు.




**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ జూలై 09:** నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు కాలేజీలకు 100 మీటర్ల పరిధిలో లోపు ఉన్న కిరాణా షాపులను పాన్ షాపులను తనిఖీ చేశామని సీఐ దస్తగిరి బాబు తెలియజేశారు.

సీఐ దస్తగిరి బాబు మాట్లాడుతూ స్కూలు కాలేజీలకు 100 మీటర్ల పరిధిలోపు ఉన్న కిరాణా షాపులలో పాన్ షాపులలో ఎలాంటి మత్తు పదార్థాలు,కానీ లిక్కర్ సారా గంజాయి బీడీ సిగరెట్లు అమ్మకూడదు అని అలా అమ్మిన యెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అలాగే బీడీ సిగరెట్లు గుట్కా మత్తు పదార్థాలు అమ్మ రాదు అని తెలుపుతూ ఈరోజు శిరివెళ్ళ -సీఐ దస్తగిరి బాబు మరియు పోలీస్ సిబ్బంది.కలసి స్కూల్ పరిసర షాపులను తనిఖీలు చేయగా తనిఖీలలో ధూమపానం గుట్కా పాన్ మసాలా షాపు యజమానులకు సి ఓ పి టి ఏ చట్టం ద్వారా జరిమానా విధించడం జరిగిందన్నారు.

## మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్న.

**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ జులై 09:**
మహిళలు సమాజంలో ఎన్నో బాధలు, కష్టాలు ఎదుర్కొని అన్ని రంగాల్లో ముఖ్యంగా రాజకీయాల్లో ముందుకోస్తున్నారు. రాజకీయాల్లోకి రావాలంటే అటు ప్రజల్లోనూ ఇటు ఇంట్లో కుటుంబ సభ్యులతోనూ ఒడిదుడుకులను ఎదుర్కొని రాజకీయంగా ముందుకు వస్తున్న మహిళలపై అసభ్యకరమైన మాటలు మాట్లాడడం వ్యక్తిగత విషయాలను మాట్లాడడం మంచిది కాదు అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. వైసిపి నాయకుల పద్ధతులే ఏంటో వాళ్ళ ఆలోచన విధానాలు ఏంటో ప్రజలకు అర్థం కావట్లేదుసొంత తల్లి, చెల్లిపై సోషల్ మీడియాలో అడ్డదిడ్డంగా రాయిస్తున్న సంస్కృతి వైసీపీ నాయకులదే,ఇటువంటి సంస్కృతితో రాజకీయాల్లోకి రాబోయే తరాలకు ఏం నేర్పాలనుకుంటున్నారో చూడాలి అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు.ప్రసన్న కుమార్ రెడ్డి మహిళల గురించి నీచంగా మాట్లాడిన ఆ మాటలను కూడా వెనక్కి తీసుకోలేదంటే వైసిపి నాయకులకు ఉన్న అహం అర్థం చేసుకోవచ్చు



ప్రసన్న చేసిన వ్యాఖ్యలను వైసీపీ నేతలు సమర్ధించేలా మాట్లాడడం ఎంత దౌర్భాగ్యం అని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ అన్నారుకోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై వ్యక్తిగతంగా వ్యాఖ్యలు చేయడం నీచమైన పనిఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కుటుంబం ఎటువంటిదో రాష్ట్రమంతటా తెలుసు అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు.మీడియా వాళ్ళు కూడా ఇటువంటి తప్పుడు వ్యాఖ్యలను పబ్లిసిటీ చేయడం సరికాదుఏ పార్టీకి చెందిన వారైనా సరే మహిళల గురించి తప్పుగా మాట్లాడేతే ఉపేక్షించే ప్రసక్తే లేదు అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు.

మహిళల గురించి తప్పుగా మాట్లాడే వారిపై తెలుగుదేశం పార్టీ, ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి కఠిన శిక్షలు వేసేందుకు సిద్ధంగా ఉంది అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. వైసిపి నాయకులు రైతుల కోసం ఏమి చేయలేదని టిడిపి ప్రభుత్వం ఎల్లవేళలా రైతుల కోసం కష్టపడుతుందని. వైసీపీ నాయకులు గంగుల ప్రభాకర్ రెడ్డి గతంలో నీటి పారదల సహాల దారుడు గా ఉన్నాడు తప్పు రైతుల కోసం ఏ రోజు కూడా నీటి గురించి మాట్లాడలేదని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

## యూరియా పంపిణీ పరిశీలించిన ఏవో.





**ఆంధ్ర ప్రగతి మహానంది జులై 09:** మహానంది మండలంలోని తిమ్మాపురం సహకార సొసైటీ ద్వారా రైతులకు యూరియా పంపిణీని మండల వ్యవసాయ శాఖ అధికారి (ఏవో) నాగేశ్వర్ రెడ్డి బుధవారం పరిశీలించారు. సొసైటీ గోదాంలో ఉన్న యూరియా నిల్వలను తనిఖీ చేశారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ రైతుల అవసరాల నిమిత్తం వారికి కావాల్సిన రసాయనిక ఎరువులను ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో అందజేస్తామని రైతులకు తెలియజేశారు. మార్కెట్ లో యూరియా మరియు ఇతర రసాయనిక ఎరువులు నిల్వలు ఉన్నాయని రైతులు భయపడవద్దని, అపోహలు వీడాలని సూచించారు. ఏ ప్రాంతానికి ఎంత మోతాదులో రసాయనిక ఎరువుల అవసరమో దానిని బట్టి రైతులకు అన్ని సహకార సంఘాల , రైతు సేవ కేంద్రాల ద్వారా అందజేస్తామని భరోసా ఇచ్చారు. రైతు సేవ కేంద్రాల్లో పని చేసే వ్యవసాయ శాఖ సిబ్బంది బదిలీల్లో ఉన్నందున కొన్ని సమస్యలు తలెత్తయని అందువల్లనే రైతు సేవ కేంద్రాల ద్వారా రసాయనిక ఎరువుల పంపిణీ జాప్యం జరుగుతుందని రైతులకు తెలియజేశారు. ప్రైవేటు డీలర్లు కొన్ని రకాల పిలకలు కట్టే గుళికలను మరియు కొన్ని రకాల మందులను రైతులకు అంటగడుతున్నారని రైతుల పేర్కొనడంతో అనధికారిక మందులను, గుళికలను అంటగట్టడంతోపాటు యూరియా మరియు డి ఏ పి ఇతర రసాయనిక ఎరువులు రైతులకు అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన సందర్భంలో రైతులు అపోహలతో బఫర్ స్టాక్( అదనపు నిల్వలు ) ఉంచుకోవద్దని కోరారు. రైతులు తమ పంట పొలాల్లో అవసరమైన మేరకే రసాయనికి ఎరువులు వినియోగించుకోవాలని వాటి పరిధి దాటి వినియోగిస్తే భూసారం తగ్గిపోవడంతో పాటు వాతావరణ కాలుష్యం, పర్యావరణ సమతుల్యం దెబ్బతినే అవకాశం ఉందని ఏవో నాగేశ్వర్ రెడ్డి రైతులకు సూచించారు. ఇక్కడ పరిష్కారం కానీ రైతుల సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. యూరియా పంపిణీలో తిమ్మాపురం సహకార సంఘ సొసైటీ సీఈవో వెంకటస్వామి, సహకార సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి విజన్ యాక్షన్ ప్లాన్ అమలుపై అధికారులు దృష్టి సారించండి.

**బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే మార్గదర్శిలను గుర్తించాలి.**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**






**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జులై 09:**
స్వర్ణాంధ్ర-2047 విజన్ అమలులో భాగంగా జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు విశేష కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ ఎస్ హాల్ నందు కలెక్టర్ అధ్యక్షతన స్వర్ణాంధ్ర-2047 నియోజక వర్గ విజన్ యాక్షన్ ప్లాన్, జీరో పావర్టీ - పి 4 మార్గదర్శి - బంగారు కుటుంబం మోడల్ సర్వే పై జిల్లా, నియోజక వర్గ యాక్షన్ ప్లాన్ టీములు, ఎమినెంట్ పర్సన్స్, నియోజక వర్గ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఇండస్ట్రీ, పంచాయతీ శాఖ, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి కోసం విద్యా, వ్యవసాయం, పాడిపరిశ్రమాభివృద్ధి, అలాగే వివిధ రంగాలలో దృష్టి సారించాల్సిన తీసుకోవాల్సిన చర్యలపై ఎమినెంట్ ప్రతినిధులు సమావేశంలో చర్చించి పలు సూచనలు సలహాలు తెలియజేశారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....స్వర్ణాంధ్ర-2047 విజన్ సాకారానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే రాజకీయ నాయకులు, అధికారులు, ప్రజలు భాగస్వామ్యమై గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు చేయి చేయి కలిపి పనిచేస్తే తప్పకుండా స్వర్ణాంధ్ర-2047 విజన్ సాధ్యమవుతుందన్నారు.
పి-4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) మోడల్ సర్వేను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరుగుతోందని, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను గుర్తించేందుకు ఈ సర్వే చేపట్టడం జరుగుతోందన్నారు. పేదరికంతో దిగువన ఉన్న కుటుంబాలను బంగారు కుటుంబముగా భావిస్తూ వారికి చేయూతనిచ్చే వారిని మార్గదర్శులుగా గుర్తింపునిస్తూ ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఐదు లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా ప్రభుత్వం కార్యాచరణ నిర్దేశించిందని ఈ దిశగా మన జిల్లాలో బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే కార్యక్రమం మరింత వేగవంతం చేయాలన్నారు.
జిల్లాలో గుర్తించిన బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు మార్గదర్శుల ఎంపిక ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మన జిల్లాలో వివిధ రంగాలలో సంపద సృష్టించేందుకు అనేక వనరులు ఉన్నాయని వీటినివినియోగించుకొని సంపద సృష్టించే ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల స్పెషల్ ఆఫీసర్లు వారి ప్రాంతంలో ఉండే వనరులు వాటి వల్ల ఎలా సంపాద సృష్టించాలి అనే అంశాల గురించి వివరించారు.
ఈ కార్యక్రమంలో సీపీఓ వేణుగోపాల్, ఆర్డిఓలు సి విశ్వనాథ్, నరసింహులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లావ్యాప్తంగా నిర్వహించే మెగా పేరెంట్స్ సమావేశం విజయవంతం చేయాలి.

**తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పనిసరిగా భాగస్వామ్యం కావాలి.**

**తొలిసారి ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ నిర్వహణకు శ్రీకారం. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై, 09:**
ఈ నెల 10న గురువారం జిల్లావ్యాప్తంగా జరిగే మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు భాగస్వాములై విద్యార్థిని, విద్యార్థుల విద్యాభివృద్ధి, పాఠశాల అభివృద్ధికి సంబంధించిన చర్చలో తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 1336 ప్రభుత్వ పాఠశాలలు, 619 ప్రైవేటు పాఠశాలలు, 21 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, కెజిబివిలో ఉన్న 27 జూనియర్ కళాశాలలు, మోడల్ స్కూల్ లో ఉన్న 20 జూనియర్ కళాశాలలతో పాటు, గిరిజన, సాంఘిక, బిసి వసతి గృహాల జూనియర్ కళాశాలతో పాటు జిల్లాలో ఉన్న 66 ప్రైవేటు కళాశాలలో కూడా ఈ నెల 10న ఉదయం 9 గంటల నుంచి మెగా పేరెంట్స్, టీచర్స్



సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఖచ్చితంగా భాగస్వామ్యులు కావాలని తద్వారా తమ పిల్లలను వారు ఏ స్థాయిలో చూడాలనుకుంటున్నారు, అందుకు ఉపాధ్యాయులు వారిని ఏ విధంగా తీర్చిదిద్దాలనే విషయాలపై తగు సూచనలు ఇవ్వాలన్నారు. అదే విధంగా పిల్లలందరికీ గత సంవత్సరంతో సాధించిన ఫలితాల ప్రోగ్రెస్ రిపోర్టు కార్డు, హెల్త్ కు సంబంధించిన రిపోర్టుతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం ఎంత మేరకు జమ అయ్యిందనే వివరాలను ప్రోగ్రెస్ రిపోర్టులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. సమావేశంలో ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులలో సమావేశమై వారి విద్యా పురోగతి గురించి వివరిస్తూ, క్రీడలు, పాఠశాల అభివృద్ధి పై తల్లిదండ్రులకు వివరించి అందుకు తగిన వీడియోలు ప్రదర్శించడంతో పాటు, ఆటల పోటీలు కూడా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు విద్యాశాఖ అధికారులు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తొలి అడుగులో..సమస్యల వెల్లువ

**మంత్రులు ఎక్కడికి వెళ్లినా సమస్యల ప్రస్తావన**

**పరిష్కరించదగ్గవే అయినా నిర్లక్ష్యం తగదు -సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే స్థానిక ఎన్నికల్లో దెబ్బ**

అమరావతి,**జూలై 9 ఆంధ్ర ప్రగతి**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా చేపట్టిన తొలి అడుగు కార్యక్రమంలో సమస్యలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజలు పుంఖానుపుంఖాలుగా సమస్యలను ప్రస్తావిస్తున్నారు. ఇవన్నీ కూడా పరిష్కరించదగ్గవే. అయితే ఏ మేరకుచిత్తశుద్ధితో ముందుకు వెళతారన్నది ముఖ్యం. ఇటీవల వారసత్వ మార్పిడి విషయంలో వచ్చిన దరఖాస్తులే ఇందుకు నిరదర్శనం. ఈ సమస్య సరిష్కారం కోసం ప్రభుత్వం సక్సెసేషన్ కార్యక్రమం చేపట్టబోతున్నది. ఇందులో వంద రూపాయలకే తండ్రి నుంచి సంక్రమించిన హక్కులకు పట్టా లభించబోతున్నది. అలాగే ఇల్లు తదితర సమస్యలుకూడా ఇలాగే ఉన్నాయి. వీటిని కూడా పరిష్కరించాలని కోరుతున్నారు . సమస్యలు పరిష్కరించకుంటే వచ్చే స్థానిక ఎన్నికల్లో తీవ్రప్రభావం చూపగలదు. దీనిని దృష్టిలో ఉంచుకునే టిడిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి తొలి అడుగు కార్యక్రమాన్ని రూపొందించారని చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా ఇళ్లు, ఇంటి స్థలాలు, తాగునీరు, వైద్యం, రోడ్లు, వ్యవసాయానికి సాయం వంటి అంశాలపైనే ఎక్కువగా వినతులు ఉన్నట్లు- నియోజకవర్గ ఇన్చార్జీలు చెబుతున్నారు. గైర్హాజరుకు అవకాశం లేకుండా ఇంటింటికీ నేతలు, కార్యకర్తలు వెళ్లాల్సిన సమయంలో ఎవరూ గైర్హాజరు కాకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. ప్రతి ఇంటికీ ఒక లోకేషన్ చొప్పున ఫీడ్ చేసిన ట్యాబ్లను నేతలకు ఇస్తున్నారు. ఒక ఇంటి పర్యటన పూర్తయిన తరువాతే మరో ఇంటి వివరాలు ట్యాబ్లో కనిపించేలా రూపకల్పల చేయడం విశేషం. అలాగే ఒక్కో ఇంటికి మూడు నిముషాల సమయం ఇస్తున్నారని, రోజుకు కనీసం 30 ఇళ్లకు వెళ్లేలా కార్యక్రమాన్ని రూపొందించారని తెలిసింది. స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే ప్రతి ఎంఎల్ఎను ఇంటింటికి వెళ్లాలని ముఖ్యమంత్రి నిర్దేశిరచారని చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రులతో పాటు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు క్షేత్రస్థాయికి వెళ్లాలని చంద్రబాబు ఆదేశించిన సంగతి తెలిసిందే. దీనికోసం పలువురు పార్టీ నేతలకు కూడా నియోజకవర్గ ఇన్చార్జ్ బాధ్యతలను అప్పగించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను, ఆ కుటు-ంబంలోని సభ్యుల ఫోటోలతో సహా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డాష్బోర్డులో అప÷-లోడ్ చేయాలని సిఎం సూచించారు. అయితే, ఈ కార్యక్రమం ప్రారంభమైనప్పటి నుండి ప్రజల నుండి వినతుల వర్షం కురుస్తోందని టిడిపి నాయకులు చెబుతున్నారు. వివిధ సమస్యలపై ప్రజలు వినతులు పెద్ద సంఖ్యలో అందిస్తుడటం టిడిపి నేతలకు కొంత ఇబ్బందికరంగా మారింది. స్థానిక ఎన్నికలు జరిగేలోగా వీటిని పరిష్కరించకపోతే, వినతులు ఇచ్చిన వారే మరో రకంగా స్పందించే అవకాశం ఉంటుందన్న అభిప్రాయాన్ని వీరు వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి వచ్చే ఏడాది ఆరంభంలోనే పంచాయితీలు, మండల పరిషత్, గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. 2021లో ఈ విభాగాలకు ఎన్నికలు జరగ్గా, తిరిగి 2026 ప్రారంభంలో ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది.

## 12,238 మంది అన్నదాత సుఖీభవ కు అర్హులు.

**శిరివెళ్ల మండల వ్యవసాయ అధికారి సుధాకర్.**




**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల జూలై 09:** మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గల అన్నదాతలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అందించబోయే అన్నదాత సుఖీభవ పథకానికి 12,238 మంది అరుపుల జాబితాలో ఉన్నారని బుధవారం నాడు-మండల వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ తెలిపారు.అర్హుల జాబితా మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో మరియు ఆయా గ్రామాలలోని రైతు సేవ కేంద్రాలలో ప్రకటించడం.జరిగిందని ఎవరైనా రైతులు జాబితాలో తమ పేర్లు లేకుంటే తక్షణమే వ్యవసాయ శాఖ కార్యాలయంలో గాని రైతు సేవ కేంద్రాలలో గాని సంప్రదించాలని వ్యవసాయ అధికారి పిలుపునిచ్చారు. ఈనెల 13వ తేదీ లోపు సుధీర్ జాబితా ప్రకటించడం జరుగుతుందని అన్నారు.

## తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.



**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ జూలై 09:** సుపరిపాలనలో తొలి అడుగు లో భాగంగా 6వ రోజు ఆళ్లగడ్డ పట్టణంలోని వివర్స్ కాలనీలో డోర్ టు డోర్ కార్యక్రమంలో అలగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొన్నారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ రివర్స్ కాలనీలో 10 లక్షల రూపాయలతో నూతన సిసి రోడ్డు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం ప్రజల సమస్యలను ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకొని చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి పనులను మరియు చేసే పనుల గురించి ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ వివరించారు. వైసీపీ నాయకులు మేము చేసే అభివృద్ధిని ఓర్వలేక బురదజల్లే మాటలు మాట్లాడుతున్నారు. వైసీపీ నాయకులకు అభివృద్ధి చేయడం రాదు కేవలం టిడిపి నాయకుల మీద కేసులు పెట్టడం తప్ప ఏమి రాదని మీకు తెలిపారు.జగన్మోహన్ రెడ్డి ప్రజల్లోకి వస్తే ఎవరో ఒకరు మీ కార్యకర్తలే బలవుతున్నారు. కనుక దయచేసి ప్రజల్లోకి రావద్దని తెలిపారు.జగన్మోహన్ రెడ్డి ప్రజల్లోకి దయచేసి రావ్వొద్దు ఎందుకు అంటే ప్రజలోకి వస్తే జనాలు కొట్టేలాగా ఉన్నారని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు.రైతులకు శ్రీశైలం డ్యామ్ నుండి నీటిని విడుదల చేసినందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కృతజ్ఞతలు తెలియజేశారు.

## కూటమి పాలనలో అభివృద్ధి పథంలో రాష్ట్రం

**-పాణ్యం ఎమ్మెల్యే , గౌరు చరిత రెడ్డి**



**కల్లూరు,,09జులై, ఆంధ్ర ప్రగతి**
సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో బుధవారం కల్లూరు అర్బన్ 26 వ వార్డ్ సవారమ్మ గుడి, విఠల్ నగర్ నందు కాలని లలో ముందుగా కాలని ప్రజలు ఎమ్మెల్యే గారికి భారీ పూల మాలతో స్వాగతం పలికారు,అనంతరం ఎమ్మెల్యే చేతులు మీదుగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు,అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికీ పర్యటించారు. కూటమి ప్రభుత్వం ఏడాదిలో సాధించిన విజయాలు,సూపర్ సిక్స్ పథకాల అమలు, అభివృద్ధి, సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలను ప్రతీ ఇంటికి వెళ్లి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలతో మమేకమై యోగక్షేమాలు తెలుసుకున్నారు. తల్లికి వందనం నిధులు అందాయా, దీపం 2.0 ఉచిత గ్యాస్ సిలిండర్ అందుతోందా, నీటి సరఫరా సక్రమంగా జరుగుతోందా అని ఆరా తీశారు. రాబోయే నాలుగేళ్లలో గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తామనీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి తెలిపారుఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి,వార్డ్ నాయకులు చరణ్ కుమార్ యాదవ్, అనిల్,నరేష్,ప్రసాద్,రవి, వెంకట వెంకట స్వామి,సుంకన్న,ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు ఎస్ ఫిరోజ్,నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్,జిల్లా కార్యదర్శి కేతురు మధు,మరియు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కర్నూలో జాబ్ మేళా

**కర్నూలు. జులై 9ఆంధ్ర ప్రగతి** జిల్లా ఉపాధి కార్యాలయం, కర్నూలు ఆధ్వర్యంలో 11.07.2025న శుక్రవారం ఉదయం 10.00 గంటలకు జిల్లా ఉపాధి కార్యాలయము, కర్నూలు జిల్లా నందు కంపెనీతో ఉద్యోగ మేళా నిర్వహించడం జరుగుతుంది. అభ్యర్థులు మీ యొక్క విద్యార్హతలకు సంబందించిన ధ్రువ పత్రాలు, ఫొటోస్, తీసుకుని రావలెను. ఆసక్తి గల అభ్యర్థులు ఉద్యోగ మేళా లో పాల్గొని మీ అర్హతకు తగిన ప్రైవేటు ఉద్యోగం పొందవలసింది గా జిల్లా ఉపాధి అధికారిణి, పి. దీప్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగ అభ్యర్థులు మీ యొక్క వివరములను **www.ncs.gov.in** నందు రిజిస్టర్ చేసుకోగలరు.

# సింహాచలంలో ఉత్సాహంగా గిరిప్రదక్షిణ

సింహాచలం,**జూలై 9 ఆంధ్ర ప్రగతి :** సింహాచలం శ్రీవరాహ నృసింహ క్షేత్రంలో గిరి ప్రదక్షిణ అంగరంగవైభంగా సాగింది. ఈ మహోత్సవానికి భక్తులు భారీగా తరలివచ్చారు. బుధవారం ఉదయం 6 గంటల నుంచే వివిధ ప్రాంతాల భక్తులు ఇక్కడికి చేరుకున్నారు. తొలి పావంచా వద్ద అప్పన్న స్వామికి కొబ్బరికాయ కొట్టి 32 కిలోమీటర్ల గిరి ప్రదక్షిణకు బయలుదేరారు. అధికారికంగా మధ్యాహ్నం 2 గంటలకు దేవస్థానం ఆధ్వర్యంలో తొలి పావంచా నుంచి స్వామి వారి పుష్పరథం గిరి ప్రదక్షిణకు బయలుదేరింది. అంతకుముందుగానే భక్తులు ప్రదక్షిణను ప్రారంభించారు. పిల్లాపాపలతో కలసి అంతా ఉత్సాహంగా కదిలారు. దూరాన్ని లెక్కచేయకుండా సాగడం విశేషం. గిరి ప్రదక్షిణలో పాల్గొంటున్న భక్తుల సంఖ్యను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా అధికారులు లెక్కిస్తున్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు 10,700 మంది భక్తులు ఈ గిరి ప్రదక్షిణలో పాల్గొన్నట్లు- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. పౌర్ణమి కావడంతో గిరి ప్రదక్షిణచేపట్టినట్లు తెలుస్తోంది. దీనిని నిరంతరంగా అంటే పక్షం రోజులకోఆరు నిర్వహించాలని భక్తులు కోరుతున్నారు.

--------------

# తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ



తిరుపతి,,**జూలై 9 ఆంధ్ర ప్రగతి** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. బుధవారం స్వామివారి దర్శనం కోసం ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ క్రమంలో శ్రీవారి సర్వదర్శనం కోసం వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని 21 కంపార్టుమెంట్లలో భక్తులు వేచివున్నారు. దీంతో స్వామివారి సర్వదర్శనానికి భక్తులకు 12 గంటల సమయం పడుతోందని ఆలయ అధికారులు తెలిపారు. ఇక, మంగళవారం 78,320 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. వీరిలో 24,950 మంది భక్తులు శ్రీవారికి తలనీలాలు సమర్పించుకున్నారు. నిన్న శ్రీవారి హుండీ ఆదాయం విలువ రూ.4.66 కోట్లు-గా టిటిడి తెలిపింది.

--------

# బాధ్యతలు చేపట్టిన బిజెపి అధ్యక్షుడు మాధవ్

### లెనిన్ సెంటర్‌ను విశ్వనాథ సెంటర్‌గా మార్చాలని డిమాండ్

విజయవాడ,**జూలై 9 ఆంధ్ర ప్రగతి** భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా పీవీఎన్ మాధవ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ముందుగా తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి భాజపా కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. లెనిన్‌సెంటర్‌లో విశ్వనాథ సత్యనారాయణ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. లెనిన్‌సెంటర్ పేరు మార్చి విశ్వనాథ సత్యనారాయణ పేరు పెట్టాలని ఈ సందర్భంగా మాధవ్ డిమాండ్ చేశారు. భారత దేశానికి ఎలాంటి సంబంధం లేనప్పుడు లెనిన్ పేరు పెట్టాల్సిన అవసరమేంటని ప్రశ్నించారు. ఇటీవలే మాధవ్ బిజెపి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. దగ్గుబాటి పురంధేశ్వరి నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మాధవ్‌కు పార్టీ సీనియర్ నేతలు దగ్గుబాటి పురందేశ్వరి, సోము వీర్రాజు, సత్యకుమార్, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు.

# నటులు శ్రీకాంత్, కృష్ణలకు బెయిల్

### షరతలుతో కూడిన బెయిల్ ఇచ్చిన హైకోర్టు



చెన్నై,**జూలై 9 ఆంధ్ర ప్రగతి** డ్రగ్స్ కేసులో నటులు శ్రీకాంత్, కృష్ణకు మద్రాస్ హైకోర్ట్ షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది. చిత్ర పరిశ్రమలో కలకలం రేపిన డ్రగ్స్ కేసులో నటులు శ్రీకాంత్, కృష్ణకు మద్రాస్ హైకోర్ట్ షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. డ్రగ్స్ సేవించిన ఆరోపణలతో గత జూన్‌లో శ్రీకాంత్, కృష్ణను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిద్దరి వ్యక్తిగత బెయిల్ పిటిషన్లపై బుధవారం మద్రాస్ హైకోర్టులో విచారణ జరిగింది. మరోవైపు, ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తు కొనసాగుతోంది. జూన్ 23వ తేదీన శ్రీకాంత్‌ను చెన్నై నగరంలోని డ్రగ్ నెట్‌వర్క్‌లో పాలుపంచుకున్నారనే ఆరోపణలతో నంగనల్లూరు పోలీసులు అరెస్ట్ చేశారు. వారం రోజుల తర్వాత కృష్ణ, ఆయన సహచరుడిని కూడా అదే కేసులో బ్యాంక్ లావాదేవీలు, సాక్షుల వాంగ్మూలాల ఆధారంగా పోలీసులు అరెస్ట్ చేశారు. మద్రాసు హై కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో నటు-లు శ్రీకాంత్, కృష్ణ విడదల అయ్యారు.

# సిగాచీ ఘటనలో ఆచూకీ లేని 8మంది

### వారు మరణించినట్లుగా ప్రకటించిన అధికారులు

### కాలి బూడిదై ఉంటారని వెల్లడి..కుటుంబాలకు సమాచారం

హైదరాబాద్,,**జూలై 9 ఆంధ్ర ప్రగతి** సిగాచీ పరిశ్రమ ప్రమాదం విషయంలో ఆచూకీ లేని 8మంది కార్మికులు కూడా మృతి చెందినట్లు అని అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ ఘటనలో 8 మంది ఆచూకీ లభించడం కష్టమేనని నిర్ణయానికి వచ్చారు. రాహుల్, శివాజీ, వెంకటేష్, విజయ్, అఖిలేష్, జస్టిన్, రవి, ఇర్ఫాన్‌లు పూర్తిగా కాలి బూడిదైపోయి ఉంటారని భావిస్తున్నారు. ఆచూకీ లభించని ఆ 8 మంది చనిపోయినట్లుగా అధికారులు ప్రకటించారు. అంత్యక్రియలకు సంబంధించిన కార్యక్రమాలు చేసుకోవాలని వారి కుటుంబ సభ్యులకు సూచించారు. ఆచూకీ తెలిస్తే సమాచారమిస్తామని బాధిత కుటుంబాలకు తెలిపారు. డీఎన్ఏ గుర్తింపు పక్రియ కొనసాగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన దుర్ఘటనలో ఇదివరకు 44 మృతదేహాలు గుర్తించిన విషయం తెలిసిందే.ప్రమాదం జరిగిన రోజు గల్లంతైన 8 మంది కార్మికులు ఇంకా కనిపించకపోవడంతో, ఇక వారి ఆచూకీ లభించడం అసాధ్యమే అని అధికారులు తేల్చేశారు. ఇప్పటివరకు 100కి పైగా శాంపిల్స్‌ను సేకరించి డిఎన్ఏ పరీక్షలు నిర్వహించినా ఒకటికీ కూడా తగిన పోలిక లభించలేదు. ఈ నేపథ్యంలో, బాధిత కార్మికుల కుటుంబ సభ్యులను పరిశ్రమ వద్ద నుంచి ఇళ్లకు వెళ్లిపోవాలని అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మూడునెలల తర్వాత తిరిగి రావాలని సూచించారు. అప్పటివరకు రాష్ట్ర, కేంద్ర హోంశాఖలతో సంప్రదింపులు కొనసాగిస్తామని తెలిపారు. ఇలాంటి సంఘటనలు తిరిగి జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఘటనలో బాధిత కుటు-ంబాలకు న్యాయం జరగాలని తమవారిని కోల్పోయిన ప్రజలు, కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# వ్యవసాయంపై కృత్రిమ మేధ ప్రభావం

### స్మార్ట్ వ్యవసాయం వైపు పరుగులు -సాగులో కొత్త శకానికి ఆవిష్కరణల నాంది

న్యూఢిల్లీ,,**జూలై 9 ఆంధ్ర ప్రగతి**




ప్రపంచవ్యాప్తంగా నేడు ప్రతి రంగాన్నీ కృత్రిమ మేధ ప్రభావితం చేస్తోంది. వ్యవసాయ రంగంలోనూ ఈ సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోంది. రాబోయే రోజుల్లో సాగు స్వరూపాన్ని ఏఐ పూర్తిగా మార్చివేసేలా ఆవిష్కరణలు జరుగుతున్నాయి. అనేక దేశాలు యాంత్రీకరణను దాటుకుని స్మార్ట్ వ్యవసాయం వైపు పరుగులు తీస్తున్నాయి. ఇండియాలోనూ అటు వైపు అడుగులు పడుతున్నాయి. కృత్రిమ మేధ, డేటా ఆధారిత పరిష్కారాలు సాగులో కొత్త శకానికి నాంది పలుకుతున్నాయి. 1960ల్లో

వచ్చిన హరిత విప్లవంతో దేశీయంగా ఆహారోత్పత్తి గణనీయంగా పెరిగింది. అదే సమయంలో నీటికొరత, విచ్చలవిడిగా రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం వంటి సవాళ్లను సాగురంగం ఎదుర్కొం టోంది. వీటికితోడు పంటలపై వాతావరణ మార్పుల ప్రభావం తీవ్రంగా ఉంటోంది. ఈ సమస్యలను పరిష్కరించడానికి, భవిష్యత్ తరాలకు ఆహారభద్రతను అందించడానికి కృత్రిమ మేధ, బిగ్‌డేటా అనలిటిక్స్ వంటి అత్యాధునిక సాంకేతికతలు ఉపయోగపడతాయి.వ్యవసాయంలో స్థిరత్వం సాధించటానికి ఏఐ ముఖ్య సహాయకారిగా మారుతోంది. డ్రోన్లు, సెన్సర్లు తదితరాల ద్వారా రైతులు నేల ఆరోగ్యం, వాతావరణ పరిస్థితులు, పంట పెరుగుదల, తెగుళ్ల గురించి తెలుసుకోవచ్చు. ఈ సాంకేతికతలు వనరులను సమర్థంగా వినియోగించుకోవడానికి, నీటిపారుదల, పంటల రక్షణకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడానికి తోడ్పడతాయి. ఏఐ ఆధారిత ముందస్తు విశ్లేషణల సాయంతో మార్కెట్ పోకడలను తెలుసుకొని, నష్టాలను తగ్గించుకోవచ్చు. నేల స్వభావం, పంట రకాలు, పర్యావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు పద్ధతులను ఏఐ సాంకేతికత సూచిస్తుంది. వాటిద్వారా పర్యావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంతోపాటు- పంటల ఉత్పాదకతను పెంచుకోవచ్చు. ఏఐ ఆధారిత చాట్‌బాట్‌లు, మొబైల్ యాప్‌లతో ఉత్తమ వ్యవసాయ విధానాలను అన్నదాతలకు తెలియజెప్పవచ్చు. సహజవనరుల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణలో ఏఐ, డేటా అనలిటిక్స్ కీలకపాత్ర పోషిస్తాయి. ఉపగ్రహ చిత్రాలు, భౌగోళిక సమాచారాన్ని విశ్లేషించడం ద్వారా అటవీ నిర్మూలన, నేల క్షీణత, నీటి కాలుష్యాన్ని పర్యవేక్షించ వచ్చు. పర్యావరణ వ్యవస్థలను, జీవవైవిధ్యాన్ని సంరక్షించడానికి ఇవి తోడ్పడతాయి.ప్రపంచ జనాభా 2050 నాటికి వెయ్యి కోట్లకు చేరుతుందని అంచనా. పెరిగే జనాభాకు అనుగుణంగా పంట దిగుబడులను సాధించాలి. ఆహార కొరతను అధిగమించడానికి ఉత్పాదకతను పెంచడమే పరిష్కారం. ఈ విషయంలో ప్రపంచంలోని చాలా దేశాలు అనేక సవాళ్లు ఎదుర్కొంటు-న్నాయి. వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యం వల్ల విత్తనాలు విత్తడానికి సరైన సమయాన్ని నిర్ణయించడం రైతులకు సవాలుగా మారింది. కృత్రిమ మేధ సహాయంతో కర్షకులు వాతావరణ పరిస్థితులను విశ్లేషించవచ్చు.?మన దేశంలో వ్యవసాయంలో ఏఐ, డేటా ఆధారిత అనువర్తనాలను విస్తృతంగా ఉపయోగించడానికి ప్రభుత్వ ఏజెన్సీలు, పరిశోధనా సంస్థలు, వ్యవసాయ సంఘాల సమష్టి కృషి అవసరం. ఇండియాలో ఎక్కువమంది చిన్న, సన్నకారు రైతులే. తమకున్న చిన్న కమతాల్లో ఆధునిక పరికరాలను వినియోగించడం వారికి సమస్యగా మారింది. భవిష్యత్తులో సాగు మొత్తం ఏఐ కేంద్రంగానే జరిగే అవకాశం ఉంది. దానికి అనుగుణంగా వ్యవస్థలను సమాయత్తం చేయడం ప్రభుత్వాల కర్తవ్యం.ఇంకా 50 శాతం పైగా ప్రజలు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అందువల్ల ఈ రంగంలో ఎంతగా ప్రోత్సాహం దక్కితే అంతగా పురోగతి లభిస్తుంది. దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతంగా ఉంటుంది.

# రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక సంఘాలు సమ్మె బాట

### పలు జిల్లాల్లో ర్యాలీలు, మానవహారాల నిర్మాణం -కేంద్రం తీరుపై కార్మిక సంఘాల మండిపాటు




విజయవాడ,**జూలై 9 ఆంధ్ర ప్రగతి** కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్ లను రద్దు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక సంఘాలు సమ్మె బాట పట్టాయి. లేబర్ కోడ్స్ చట్టాలను చీకట్లో తీసుకువచ్చిన మోడీ ప్రభుత్వానికి కార్మికుల జీవితం విలువ లేనిది అని అన్నారు. కనీస వేతన చట్టం చేయని ఈ ప్రభుత్వం ప్రస్తుతం ఎనిమిది గంటల పని సమయాన్ని 12 గంటలుగా పెంచేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోందని నాయకులు విమర్శించారు. విజయవాడలో కార్మిక సంఘాల భారీ ప్రదర్శన.. సమ్మెను ఉద్దేశించి సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏ.వి నాగేశ్వరరావు మాట్లాడారు. మోడీ సర్కార్ తీరును దుయ్యబట్టారు.కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మానవహారంలో 'మోడీ సారు' కార్మిక చట్టాలు రద్దు చేయాలని వినూత్న కళారూపం ప్రదర్శించారు. అయితే పోలీసులు మోడీ మాస్కును చించే ప్రయత్నం చేయగా, కార్మిక నాయకులు ఆ ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. కార్మిక హక్కుల పై ప్రభుత్వాల దాడికి నిరసనగా కోట్ల మంది కార్మికులు దేశ వ్యాప్తంగా సమ్మెకు దిగారు. తాడేపల్లిలోసిపిఎం సినియర్ నాయకులు పి మధు పాల్గొన్నారు. కేంద్ర తీరును ఆయన ఎండగట్టారు. లేబర్ కోడ్ రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో కొనసాగింది. జాతీయ సమ్మె సందర్భంగా ప్రకాశం జిల్లా ఒంగోలులో జరిగిన భారీ ప్రదర్శన జరిగింద. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల పారిశ్రామిక ప్రాంతంలో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా భారీ ర్యాలీ తీసారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా సిపిఎం కార్యదర్శి గోవిందరావు మాట్లాడుతూకేంద్రం తీరును దుయ్యబట్టారు. కార్మికులకు అన్యాయం చేస్తున్న చట్టాలను రద్దుచేయాలన్నారు. కార్మిక, ప్రజా సంఘాలు ఐక్య వేదిక ఆధ్వర్యంలో సమ్మె సందర్భంగా విజయనగరంలో భారీ ర్యాలీ నిర్వహించి కదం తొక్కారు. బుధవారం స్థానిక కోట జంక్షన్ నుంచి మూడు లాంతర్లు, ఎంజీ రోడ్డు, గంటస్తంభం మీదుగా కన్యకాపరమేశ్వరి జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. దేశవాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం అనంతపురం జిల్లా సోమందేపల్లి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్లో అంగన్వాడీ ఆశ తదితర కార్మికులు చేపట్టిన సమ్మెలో భాగంగా స్థానిక ఎన్టీఆర్ సర్కిల్లో ఏర్పాటు- చేసిన మానవహారం నిర్వహించారు. పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట కచేరి సెంటర్లో మానవహారం, ర్యాలీ నిర్వహిహించిన ట్రేడ్ యూనియన్ నాయకులు కేంద్రం తీరును దుయ్యబట్టారు. చిత్తూరు సమ్మెలో ఆంధప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులుకూడా పాల్గొన్నారు. కార్మిక చట్టాలను ఉపసంహరించుకోవాలన్నారు.

# పోలవరం నిర్వాసితుల పునరావాసం

### త్వరితగతిన అవసరమైన చర్యలు తీసుకోవాలి -పునరావాసంపై అధికారులతో స్టీ కమిషన్ చైర్మన్ సమీక్ష

విజయవాడ,,**జూలై 9 ఆంధ్ర ప్రగతి**



పోలవరం నిర్వాసితుల పునరావాసానికి సంబంధించి త్వరితగతిన అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు తెలిపారు పోలవరం ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ అధికారులతో చైర్మన్ విజయవాడ తన కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యలతో పాటు ఐటిడిఎ పరిధిలోని గిరిజనులకు అందుతున్న పునరావాస వివరాలు, పునరావాసం, ఉద్యోగ ఉపాధి కల్పన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ పరిధిలో తాను క్షేత్ర స్థాయిలో పర్యటించినప్పుడు తన దృష్టికి వచ్చిన అనేక సమస్యలను అధికారులకు తెలిపి, ఆయా సమస్యలపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మొత్తం 373 గ్రామాలకు పునరావాసం అందించే దిశగా చర్యలు చేపట్టామని అధికారులు ఈ సందర్భంగా వివరించారు. మొత్తం 76 కాలనీల పునరావాస పనులు మంజూరు కాగా, 26 కాలనీలు పూర్తయ్యాయన్నారు. ఆయా కాలనీల్లో తాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం తదితర మౌలిక సదుపాయాలు ఏ మేరకు అందుతున్నాయనే వివరాలు తెలుసుకుని, పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఉపాధి కల్పనకు సంబంధించి కంప్యూటర్ శిక్షణ, మెకానికల్ వర్క్స్ తో పాటు- కుట్టు- పనిలో శిక్షణ అందిస్తున్నామని, 5,223 మందికి స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కూడా అందిస్తున్నామన్నారు. భూములు కోల్పోయిన గిరిజనులకు ప్రత్యామ్నాయంగా భూములు అందజేయడం జరిగిందని, 18,320 మందికి గాను 9,249 మందికి పూర్తి నష్ట పరిహారం అంజేశామని తెలిపారు. ప్రత్యామ్నాయంగా ఏర్పాటు- చేసిన కాలనీలకు రోడ్లు, రవాణా సౌకర్యాల కల్పనపై కమిషన్ చైర్మన్ ఆరా తీశారు. ఏజన్సీ ప్రాంతాల ప్రజలు ప్రత్యేక జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలుంటాయని, పునరావాస కల్పనలో అందుకు అనుగుణంగానే సహజ జీవన శైలికి అద్దం పట్టేలా పునరావాస చర్యలు తీసుకోవాల్సి వుంటు-ందని కమిషన్ చైర్మన్ డాక్టర్ శంకరరావు అధికారులకు తెలిపారు. పునరావాసానికి సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సహకారంతో నిర్వాసితులకు భవిష్యత్ లో ఎటు-వంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులు కమిషన్ చైర్మన్ డాక్టర్ శంకరరావు ఆదేశించారు. ఈ సమావేశంలో సెక్రెటరీ కమిషన్ కార్యదర్శి, డిప్యూటీ- డైరెక్టర్ , ఆర్ అండ్ ఆర్ పర్యవేక్షకులు, సీనియర్ సహాయకులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## సినీ నేపథ్యం ఉన్నంత మాత్రాన విజయాలు రావు : మనోజ్



చిత్ర పరిశ్రమలో వారసత్వం, నెపోటిజంపై ఎప్పటినుంచో జరుగుతున్న చర్చపై నటుడు మంచు మనోజ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సినీ నేపథ్యం ఉన్నంత మాత్రాన విజయాలు వాటంతట అవే రావని, పరిశ్రమలో నిలదొక్కుకోవాలంటే ప్రతి ఒక్కరూ కష్టపడాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. యంగ్ హీరో సుహాస్ నటించిన 'ఓ భామ అయ్యో రామ' చిత్ర ప్రీ-రిలీజ్ వేడుకకు హాజరైన మనోజ్ ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పరిశ్రమలో వారసత్వ నటులకే అవకాశాలు దక్కుతాయనేది ఒక అపవాదు మాత్రమే. సినిమా నేపథ్యం అనేది కేవలం పరిశ్రమలోకి రావడానికి మాత్రమే ఉపయోగపడుతుంది. ఇక్కడ నిలబడాలంటే ప్రతిభను నిరూపించుకోవాలి, ప్రేక్షకుల ఆదరణ పొందాలి. అప్పుడే ఎవరైనా రాణించగలరు" అని అన్నారు. పెద్ద బడ్జెట్ చిత్రాలు, మల్టీస్టారర్ సినిమాలు విజయాన్ని నిర్ణయించలేవని ఆయన అభిప్రాయపడ్డారు.నటుడు సుహాస్ ప్రయాణాన్ని మనోజ్ ప్రత్యేకంగా ప్రశంసించారు. "యూట్యూబ్ నుంచి కెరీర్ మొదలుపెట్టి, కమెడియన్‌గా గుర్తింపు తెచ్చుకుని ఇప్పుడు హీరో స్థాయికి ఎదగడం సుహాస్ కష్టానికి నిదర్శనం. అతని ప్రయాణం నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకం. తమిళ నటుడు విజయ్ సేతుపతిలా ఒకవైపు హీరోగా, మరోవైపు క్యారెక్టర్ ఆర్టిస్టుగా రాణించడం అభినందనీయం" అని కొనియాడారు.కాగా, సుహాస్, మాళవిక మనోజ్ జంటగా నటించిన 'ఓ భామ అయ్యో రామ' చిత్రం రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కింది. ఈ సినిమా జులై 11న థియేటర్లలో విడుదల కానుంది.

## మళ్లీ కలిసిన హిట్ కాంబో..

### ఆసక్తి రేపుతున్న సిద్ధూ కొత్త సినిమా

'డీజే టిల్లు', 'టిల్లు స్క్వేర్' చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాలు అందుకున్న నటుడు సిద్ధూ జొన్నలగడ్డ, నిర్మాత నాగవంశీ మరోసారి చేతులు కలిపారు. ఈ విజయవంతమైన కాంబినేషన్‌లో రాబోతున్న మూడో చిత్రానికి 'బ్యాడాస్' (%దీూణూూూ%) అనే ఆసక్తికర టైటిల్‌ను ఖరారు చేశారు. తాజాగా చిత్రబృందం ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను విడుదల చేసి ప్రేక్షకుల్లో అంచనాలను పెంచింది.విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో సిద్ధూ జొన్నలగడ్డ సిగరెట్ తాగుతూ చాలా రా లుక్‌లో కనిపించి ఆకట్టుకుంటున్నారు. సినిమా టైటిల్‌కు తగ్గట్టుగానే ఆయన లుక్ ఉంది. ఇక ఈ చిత్రానికి 'మధ్య వేలు పురుషుడిలా ఉంటే' (%×ట ఎఱసఎశ్రీవ టఱఅస్త్రవతీ ఝం ఖ ఝఅ%) అనే క్యాప్షన్‌ను జోడించడం సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. టిల్లు సిరీస్‌లో కామెడీతో అలరించిన సిద్ధూ, ఈసారి పూర్తి భిన్నమైన పాత్రలో కనిపించనున్నారని ఫస్ట్ లుక్ స్పష్టం చేస్తోంది.సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'క్షణం', 'కృష్ణ అండ్ హిస్ లీలా' వంటి విభిన్న చిత్రాలతో దర్శకుడిగా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రవికాంత్ పేరేపు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. హిలేరియస్ ఎంటర్‌టైనర్ల తర్వాత సిద్ధూ, విమర్శకుల ప్రశంసలు పొందిన దర్శకుడితో పనిచేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు.




## సెక్రటరీ చేతిలో మోసపోయిన ఆలియా



ప్రముఖ బాలీవుడ్ నటి మాజీ సెక్రటరీ వేదికా శెట్టిని ముంబై పోలీసులు అరెస్టు చేశారు. నకిలీ బిల్లులను తయారు చేసినందుకు ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మే 2022 నుంచి ఆగస్ట్ 2024 మధ్య వేదికా శెట్టి రూ.76 లక్షలు విలువ గల నకిలీ బిల్స్ ను తయారు చేసి, ఆ బిల్స్ పై ఆలియా భట్ సంతకాలు తీసుకుని వాటిని తన క్లోజ్ ఫ్రెండ్స్ అకౌంట్స్ లోకి ట్రాన్స్‌ఫర్ చేశారు వేదికా శెట్టి. ఈ రెండేళ్లలో వేదికా శెట్టి అక్షరాలా రూ.76 లక్షలను దుర్వినియోగం చేసినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. అయితే ఈ విషయంపై ఆలియా భట్ టీమ్ ఈ ఏడాది మొదట్లో కేసు నమోదు చేయగా, కేసు ఫిర్యాదైన తర్వాత నుంచి గత కొన్ని నెలలుగా ఆమె పరారీలో ఉన్నారు. మొత్తానికి పోలీసులు 5 నెలల పాటూ వెతికి వేదికా శెట్టిని బెంగుళూరులో అరెస్ట్ చేసి స్థానిక కోర్టులో హాజరు పరిచారు. కోర్టులో హాజరుపరిచాక అటు పిమ్మట వేదికా శెట్టి పోలీసులు జులై 10 వరకు కస్టడీకి తరలించారు. ప్రస్తుతం ఈ విషయంలో దర్యాప్తు కొనసాగుతంది. వేదికతో పాటూ ఈ కేసులో ఇన్వాల్వ్ అయిన ఇతర వ్యక్తులపై కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే వేదికా శెట్టి చేసిన మోసం బయటికొచ్చాక ఆలియా తల్లి సోనీ రజ్దాన్ పోలీసులకు కంప్లైంట్ చేశారు. ఆలియా భట్ కెరీర్ విషయానికొస్తే ప్రస్తుతం ఆమె ఆల్ఫా మూవీ షూటింగ్ లో బిజీగా ఉన్నారు. ఈ సినిమా డిసెంబర్ 25, 2025న క్రిస్మస్ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమాలో ఆలియాతో పాటూ శార్వరి వాఘ్ కూడా ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఇది కాకుండా లవ్ వార్ మూవీలో కూడా ఆలియా నటిస్తున్నారు. వీటితో పాటూ మరికొన్ని సినిమాల కోసం కథలు వింటూ ఆలియా బిజీగా ఉన్నారు.

## సమంత-రాజ్ ఫొటోల దుమారం..



"ఏ మతమైనా చెప్పేది ఒక్కటే.. మన పనులతో ఇతరులను గాయపరచవద్దు. ఇదే జీవితంలో పాటించాల్సిన గొప్ప నియమం" ఇదీ బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరు అర్ధాంగి శ్యామాలి తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పంచుకున్న తాత్విక సందేశం. నటి సమంత తన భర్త రాజ్‌తో కలిసి ఉన్న వెకేషన్ ఫొటోలను షేర్ చేసిన కొద్దిసేపటికే శ్యామాలి ఈ పోస్ట్ పెట్టడం ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.కొంతకాలంగా సమంత, దర్శకుడు రాజ్ నిడిమోరు డేటింగ్‌లో ఉన్నారంటూ ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూరుస్తూ, మంగళవారం సాయంత్రం రాజ్‌తో కలిసి దిగిన ఫొటోలను సమంత తన సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ ఫొటోలు వైరల్ అయిన కాసేపటికే శ్యామాలి నుంచి ఈ తాత్విక స్పందన రావడంతో నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. భర్త ఫొటోల వల్లే ఆమె ఆవేదన చెంది, పరోక్షంగా ఈ సందేశాన్ని పంచుకుని ఉండొచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు.శ్యామాలి ఇలాంటి పోస్టులు పెట్టడం ఇదే మొదటిసారి కాదు. సమంత-రాజ్‌పై వార్తలు మొదలైనప్పటి నుంచి ఆమె సోషల్ మీడియా పోస్టులపై నెటిజన్లు ఆసక్తి చూపుతున్నారు. గతంలో "నమ్మకాన్ని ఒక్కసారి కోల్పోతే ఎంత ఖర్చు పెట్టినా తిరిగి పొందలేం" అని, "కాలం అన్నింటినీ బయటపెడుతుంది.. కర్మ సమాధానం చెబుతుంది" అని ఆమె పెట్టిన పోస్టులు కూడా అప్పట్లో వైరల్ అయ్యాయి.

## అదే నేను చేసిన పొరపాటు: హీరో సాగర్



బుల్లితెరపై విపరీతమైన క్రేజ్ ను సంపాదించుకున్న చాలామంది, ఆ తరువాత వెండితెర దిశగా అడుగులు వేశారు. ఇప్పటికీ ఈ పద్ధతి కొనసాగుతూనే ఉంది. అయితే అలా సీరియల్స్ వైపు నుంచి సినిమాల దిశగా వెళ్లినవారు అక్కడ ఎక్కువ కాలం పాటు పోరాడలేక వెనుదిరిగినవారే ఎక్కువ. కానీ హీరో సాగర్ విషయానికి వస్తే, పట్టువదలని విక్రమార్కుడి మాదిరిగా ఆయన తన ప్రయత్నాలను కొనసాగిస్తూనే ఉన్నాడు. అందువల్లనే ఆయన నుంచి 'ది 100' అనే మూవీ రాబోతోంది. ఈ నెల 11వ తేదీన థియేటర్లలో ఈ సినిమా దిగబోతోంది. బుల్లితెరపై పోలీస్ పాత్రలకి పెట్టింది పేరుగా సాగర్ కనిపిస్తాడు. వెండితెరపై కూడా అదే జోరును కొనసాగించడానికి ఆయన చేసిన ప్రయత్నంగా 'ది 100' కనిపిస్తుంది. రమేశ్ కరుటూరి -వెంకీ పూశడపు నిర్మాతలుగా వ్యవహరించిన ఈ సినిమాతో, రాఘవ్ ఓంకార్ శశిధర్ దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. ఈ సినిమాలో సాగర్ ఒక సిన్సియర్ పోలీస్ ఆఫీసర్ గా కనిపించనున్నాడు. ఆవేశం .. ఆదర్శం పుష్కలంగా కనిపించే పాత్ర ఇది. వినోదం .. సందేశం కలగలిసిన కంటెంట్ ఇది.

ఈ సినిమా ప్రమోషన్స్ లో సాగర్ మాట్లాడుతూ .. " నేను ఇక వెండితెరపైనే కనిపించాలని నిర్ణయించుకున్నప్పుడు, నాకు 'మిస్టర్ పెర్ఫెక్ట్'లో ఒక ముఖ్యమైన పాత్రను చేసే ఛాన్స్ వచ్చింది. ప్రభాస్ తరువాత స్థానంలో నా పాత్రకి ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. కానీ అందులో వాస్తవం లేదని షూటింగు సమయంలోనే నాకు అర్థమైంది. దర్శకుడిని అడిగితే సరైన సమాధానం రాలేదు. దాంతో నేను మధ్యలోనే మానేశాను. అయినా ఆ పాత్రను వాళ్లు అలాగే ఉంచారు. ఆ సినిమాలో ఆ పాత్ర చేయకుండా ఉండవలసిందని నాకు ఇప్పటికీ అనిపిస్తూ ఉంటుంది" అని చెప్పాడు.



## సీనియర్ స్టార్స్ జోడీగా 'అభిరామి' హవా!

తెలుగులో సీనియర్ హీరోలతో ఒక సినిమా చేయాలంటే ముందుగా హీరోయిన్ గురించిన ఆలోచన చేయడమనేది చాలా రోజులుగా జరుగుతూ వస్తోంది. ఈ విషయంలో నిన్నమొన్నటి వరకూ శ్రియా .. కాజల్ .. తమన్నా కొంతవరకూ బెంగ లేకుండా చేశారు. అప్పుడప్పుడూ రమ్యకృష్ణ .. స్నేహ ఆదుకున్నారు. అయితే ఈ మధ్య కాలంలో కొత్తదనం కోసం గట్టి గాలింపే మొదలైంది. ఫలితంగా 'అభిరామి' తెరపైకి వచ్చింది. అభిరామి మలయాళ .. తమిళ .. కన్నడ సినిమాలలో కథానాయికగా నటించింది. తెలుగులోను థాంక్యూ సుబ్బారావు .. చార్మినార్ .. చెప్పవే చిరుగాలి వంటి సినిమాలలో కథానాయికగా ఇక్కడి ప్రేక్షకులను అలరించింది. ఆ తరువాత 2018లో వచ్చిన 'అమర్ అక్బర్ ఆంటోని' సినిమాలోనే కేరక్టర్ ఆర్టిస్ట్ గా మెరిసింది. ఆ తరువాత 'సరిపోదా శనివారం' సినిమాలో చేసిన నాని తల్లి పాత్రలో ఆమె ఇక్కడి ఆడియన్స్ కి మరింత కనెక్ట్ అయింది.ఇక ఇటీవల వచ్చిన 'థగ్ లైఫ్' సినిమాలో ఆమె కమల్ సరసన నటించింది. ఈ పాత్ర కూడా ఆమెకి మంచి పేరును తెచ్చిపెట్టింది. వయసుతో పాటు గ్లామర్ పెరుగుతున్న కథానాయికల జాబితాలో త్రిష తరువాత అభిరామి కూడా ఉందని అంతా గ్రహించారు. అభిరామి అంటే అందం .. అందం అంటే అభిరామి అంటూ ప్రేక్షకుల నుంచి ప్రశంసలు కొట్టేసింది. అభిరామి ఆకర్షణీయమైన రూపమే ఇప్పుడు ఆమెకి యంగ్ హీరోల మదర్ గా .. సీనియర్ హీరోల సరసన అవకాశాలు తెచ్చిపెడుతున్నాయి. త్వరలో టాలీవుడ్ సీనియర్ హీరోల సరసన అభిరామి కనిపించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.